బుధవారం ఉష్ణోగ్రతలు | గరిష్ఠం : 37.5°C | కనిష్ఠం : 22.5°C



రంజాన్ వేళలు
ఇఫ్తార్ : గురువారం సా : 6.31 గం..
సహర్ : శుక్రవారం ఉ : 5.02 గం..



కన్నీరు పెట్టుకుంటున్న అరూరి



అరూరి రమేష్‌ను హైదరాబాద్‌కు తీసుకెళ్లకుండా అడ్డుకుంటున్న అనుచరులు

పొలిటికల్.. హైడ్రామా!

- మీడియాతో మాట్లాడకుండా రమేష్‌ను బలవంతంగా తీసుకెళ్లిన ఎర్రబెల్లి, బస్వరాజు, తదితరులు
- ఎర్రబెల్లి కారుకు అడ్డుపడిన అరూరి మద్దతుదారులు
- ఉద్రిక్తత మధ్య కేసీఆర్ వద్దకు చేరిన మాజీ ఎమ్మెల్యే
- పోటీకి నో చెప్పిన అరూరి.. అభ్యర్థిగా కడియం కుమార్తె కావ్య పేరు ప్రకటన
- వరంగల్ స్థానాన్ని పెండింగ్‌లో పెట్టిన బీజేపీ.. అరూరి కోసమేనని చర్చ
- అభ్యర్థి కోసం నియోజకవర్గాల ఇన్‌చార్జ్‌ల అభిప్రాయాల సేకరణలో కాంగ్రెస్
- ఉత్కంఠ రేపుతున్న ఓరుగల్లు రాజకీయం

(వరంగల్ - ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

ఎత్తులు పైఎత్తులతో ఓరుగల్లు రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ బీజేపీలో చేరిక వ్యవహారం నేపథ్యంలో ఏర్పడిన పొలిటికల్ హైడ్రామాతో మరింత ఉత్కంఠ ఏర్పడింది. బీజేపీలో చేరాలనుకున్న రమేష్‌ను అధినేత బుజ్జగించినా ఆయన శాంతించపోవడంతో.. కేసీఆర్ అనూహ్యంగా కడియం శ్రీహరి కుమార్తె కావ్యను అభ్యర్థిగా ప్రకటించారు. అలాగే రెండో జాబితా ప్రకటించిన బీజేపీ మహబూబాబాద్‌కు అజ్మీర సీతారాం నాయక్‌ను ఖరారు చేయగా.. వరంగల్ స్థానాన్ని మాత్రం పెండింగ్‌లో పెట్టింది. అరూరి రమేష్ కోసమే ఆ పార్టీ ఎదురుచూస్తోందన్న చర్చ జరుగుతోంది. మరోవైపు అభ్యర్థి ఎంపిక కోసం కాంగ్రెస్ గాంధీభవన్ లో నేతల అభిప్రాయాల సేకరణ చేపట్టడంతో ఓరుగల్లు రాజకీయాలు రసకందాయంగా మారాయి.

అరూరిని బలవంతంగా తీసుకెళ్లిన బీఆర్ఎస్ నేతలు..

బీఆర్ఎస్‌పై అసంతృప్తితో ఉన్న వరంగల్ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ మంగళవారం ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాకులు మంద కృష్ణతో కలిసి బీజేపీ అగ్రనేత అమిత్‌షా, కిషన్‌రెడ్డి, లక్ష్మణ్ తదితర నేతలను కలిసి టికెట్‌పై హామీ పొందారు. ఈ క్రమంలోనే బుధవారం తన ముఖ్య అనుచరులతో సమావేశం నిర్వహించి, బీఆర్ఎస్‌కు రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నారు. తన వ్యూహంలో భాగంగా బుధవారం ఉదయం 10గంటలకు తన నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి.. బీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్లు లేఖ కూడా తయారు చేసుకున్నారు. అప్పటికి తన ఇంటికి వచ్చిన అనుచరులతో మాట్లాడిన ఆయన పార్టీలో తనకు గుర్తింపు లేదని, ఎంపీగా పోటీ చేసినా తనను ఓడిస్తారని కన్నీళ్లు పెట్టుకున్నారు. ఆ తర్వాత ఉదయం 11గంటల సమయంలో ప్రెస్‌మీట్ పెట్టేందుకు సిద్ధమవుతుండగా.. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యతో పాటు బీఆర్ఎస్ నేతలు నాగుర్ల వెంకటేశ్వర్‌రావు, సుందర్‌రాజ్ తదితరులు అక్కడికి చేరుకుని.. అరూరి రమేష్‌ను ఇంట్లోకి తీసుకెళ్లారు. పార్టీ మారడాన్ని మానుకోవాలని, బీజేపీలోకి వెళ్లితే భవిష్యత్తు ఉండదని బుజ్జగించేందుకు ప్రయత్నించారు. ఇందుకు అరూరి ససేమిరా అన్నారు. ఈ లోపు బయటున్న బీఆర్ఎస్ కార్యకర్తలు, అరూరి మద్దతుదారుల మధ్య వాగ్వాదం జరిగింది. ఇంతలోనే మాజీ మంత్రి ఎర్రబెల్లి దయా కర్‌రావు తన అనుచరులతో కలిసి అరూరి ఇంటికి చేరుకుని.. రమేష్‌ను హైదరాబాద్ తీసుకెళ్లేందుకు ప్రయత్నించగా అరూరి మద్దతుదారులు వారిని అడ్డుకున్నారు. దీంతో తాము హరీష్‌రావు పంపి స్తేనే వచ్చామని బీఆర్ఎస్ నేతలు చెప్పగా.. అరూరి రమేష్ అనుచరులు నినాదాలు చేయడంతో అక్కడ ఉద్రిక్తత ఏర్పడింది. చివరకు దయాకర్‌రావు స్వయంగా రమేష్‌ను తన కారులో ఎక్కించుకోవడంతో అరూరి అనుచరులు కారుకు అడ్డుగా నిలబడి నినాదాలు చేశారు. ఎట్టకేలకు ఉద్రిక్తత మధ్య అరూరి రమేష్‌ను హైదరాబాద్‌కు తీసుకెళ్లారు. విషయం తెలుసుకుని కంగుతిన్న బీజేపీ నేతలు రమేష్ నివాసం వద్దకు చేరుకున్నారు. హనుమకొండ జిల్లా బీజేపీ అధ్యక్షురాలు రావు పద్మ మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ తీరుపై మండిపడ్డారు. ఇక అరూరిని హైదరాబాద్ తీసుకెళుతున్న విషయం తెలుసుకున్న బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి ఆధ్వర్యంలో సుమారు 50మంది బీజేపీ కార్యకర్తలు జనగామ మండలం పెంబర్తి వద్ద ఎర్రబెల్లి వాహనాన్ని అడ్డుకుని వెనుక సీట్లో కూర్చున్న అరూరి రమేశ్‌ను బలవంతంగా కిందికి దింపారు. ఈ క్రమంలో అరూరి రమేశ్ చొక్కా చినిగిపోయింది. బీజేపీలో చేరుతున్నట్టు ప్రకటించి ఎర్రబెల్లితో ఎందుకు వెళ్తున్నారని నిలదీశారు. ఈ విషయాన్ని దశమం తరెడ్డి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి ఫోన్ చేసి చెప్పగా అక్కడే కిషన్‌రెడ్డి అరూరిరమేష్‌తో మాట్లాడారు. అయితే తాను వ్యక్తిగత పనుల నిమిత్తమే ఎర్రబెల్లితో హైదరాబాద్‌కు వెళ్తున్నానని, మాట ప్రకారం బీజేపీలో చేరేందుకు సిద్ధంగానే ఉన్నానని చెప్పారు. దీంతో కిషన్‌రెడ్డి సూచన మేరకు బీజేపీ నాయకులు అక్కడి నుంచి వెళ్లిపోయారు.



పెంబర్తి వద్ద కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో ఫోన్‌లో మాట్లాడుతున్న అరూరి

బీఆర్ఎస్‌కు రాజీనామా చేసేందుకు సిద్ధమైన అరూరి



కేసీఆర్‌తో సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ జిల్లా నేతలు

అరూరి పేరు ప్రతిపాదించిన కడియం.. పోటీకి నో చెప్పిన రమేష్

అరూరి రమేష్‌ను తీసుకుని తెలంగాణభవన్‌కు చేరకున్న బీఆర్ఎస్ నాయకులతో అధినేత కేసీఆర్ సమావేశం నిర్వహించారు. అరూరి రమేష్ పార్టీ మార్పుపై చర్చించారు. అయితే తనకు పార్టీలో తీవ్ర అన్యాయం జరుగుతోందని, గత అసెంబ్లీ ఎన్నికల్లో సొంత పార్టీ నేతల వల్లే ఓడిపోయానని అరూరి ఆవేదన వ్యక్తం చేసినట్టు సమాచారం. అనంతరం ముఖ్యనేతల నుంచి అభిప్రాయాలు సేకరించారు. ఈ క్రమంలో స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వరంగల్ ఎంపీ అభ్యర్థిగా అరూరి పేరును ప్రతిపా దించగా.. మిగతా నేతలు కూడా ఓకే చెప్పారని, కానీ తాను మాత్రం పోటీ చేసేది లేదని అరూరి రమేష్ పేర్కొ న్నట్లు సమాచారం. అదే సమయంలో పార్టీ కూడా మారనని, పార్టీ ఎవరిని ప్రకటించినా కలిసి పని చేస్తానని ఆయన చెప్పినట్లు సమాచారం. ఈ క్రమంలో కేటీఆర్ రమేష్‌ను ఒప్పించేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోవడంతో.. వరంగల్ ఎంపీ అభ్యర్థిగా చివరకు కడియం కావ్య పేరును ప్రకటించారు. ఇక పలుస్థానాలకు రెండోజాబితాలో అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ మహబూబాబాద్ స్థానానికి సీతారాంనాయక్‌ను ప్రకటించి.. వరంగల్ స్థానాన్ని పెండింగ్‌లో పెట్టింది. దీంతో అరూరి ఎపిసోడ్ ఇంకాపూర్తి

మిగతా 6వ పేజీలో..

అభ్యర్థి ఎంపికపై కాంగ్రెస్ ఫోకస్

కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి ఎంపికపై తీవ్ర కసరత్తు చేస్తోంది. వరంగల్ నుంచి సీఎం రేవంత్‌రెడ్డికి సన్నిహితుడిగా పేరున్న దొమ్మాటి సాంబయ్య పేరు ఖరారైందనే ప్రచారం జరిగింది. అయితే ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఓ మంత్రితో పాటు మరో ఇద్దరుముగ్గురు కీలక నేతలు సాంబయ్య అభ్యర్థిత్వంపై అభ్యంతరాలు తెలపటంతో పెండింగ్‌లో పెట్టినట్టు ప్రచారం జరుగుతోంది. అయితే బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరినే ఎంపీగా బరిలో దింపాలని కొందరు కాంగ్రెస్ నేతలు రాయబారాలు నడిపినా ఫలించకపోవడంతో ఆ పార్టీ అభ్యర్థిని వెతికే పనిలో పడింది. ఇందులో భాగంగా పార్లమెంట్ పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌ల అభిప్రాయాలను హైదరాబాద్ గాంధీభవన్‌లో ఏఐసీసీ వ్యవహరాల ఇన్‌చార్జ్ దీపాదాస్‌మున్షి సేకరించారు. రెండు,మూడు రోజుల్లో దీనిపై ఉత్కంఠ వీడుతుందన్న చర్చ జరుగుతోంది.

ఉత్కంఠకు తెర

- వరంగల్ బీఆర్ఎస్ అభ్యర్థిగా కడియం కావ్య

రాంనగర్, మార్చి 13 : వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎంపిక విషయంలో నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుమార్తె కడియం కావ్యను వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బుధవారం ప్రకటించారు. ఈ స్థానం కోసం మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్, కడియం కావ్య తీవ్రంగా పోటీ పడ్డారు. ఈ క్రమంలోనే పార్టీ పట్ల ఒకింత అసంతృప్తితో ఉన్న అరూరి రమేష్ బీజేపీలో చేరికకు సిద్ధమవడం, అధినేత బుజ్జగించినా ఆయన పోటీకి సుముఖత వ్యక్తం చేయకపోవడంతో పార్టీ అధిష్ఠానం కడియం కావ్య వైపు మొగ్గు చూపినట్టు తెలిసింది. ఇక సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్‌కు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని అధిష్ఠానం హామీ ఇచ్చినట్లు తెలిసింది. బీఆర్ఎస్ సీనియర్ నేత, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అయిన కడియం శ్రీహరి, వినయరాణి దంపతుల కుమార్తె అయిన కడియం కావ్య 1983 ఏప్రిల్ 10న జన్మించారు. ఎంబీబీఎస్ చదివిన ఆమె ఎండి.నజీరుల్లా షేక్‌ను వివాహం చేసుకున్నారు. వారికి ఇద్దరు కూతుళ్లు కాగా.. కావ్య ఫాతిమా రిలీఫ్ మెడికల్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. తండ్రి రాజకీయ వారసత్వాన్ని కొనసాగించేందుకు ఆమె ఈ పార్లమెంట్ ఎన్నికలతో రాజకీయ అరంగేట్రం చేస్తున్నారు.



మానుకోట బీజేపీ ఎంపీ అభ్యర్థిగా సీతారాంనాయక్

మహబూబాబాద్, మార్చి13 (ఆంధ్రజ్యోతి) : మహబూబాబాద్ (మానుకోట) పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిగా ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్ పేరు ఖరారైంది. ఈ మేరకు పార్టీ కేంద్ర కమిటీ బుధవారం రాత్రి ప్రకటన విడుదల చేసింది. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం మల్లేపల్లి గ్రామంలో 1957ఆగస్టు 20న జన్మించిన సీతారాంనాయక్ పీహెచ్‌డీ పూర్తి చేశారు. కాకతీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్‌గా పనిచేసిన సీతారాంనాయక్ తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసి.. 2009 ఎన్నికల్లోనే రాజకీయ రంగ ప్రవేశానికి పావులు కదిపారు. నాడు ఉమ్మడి రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ నుంచి మహబూబాబాద్ అసెంబ్లీ టికెట్ కోసం ప్రయత్నించారు. తర్వాత తెలంగాణ ఉద్యమంలో మరింత క్రియాశీలకంగా పనిచేసి స్వరాష్ట్ర సాధన అనంతరం 2014ఎన్నికల్లో టీఆర్ఎస్ నుంచి పోటీచేసి తన సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌పై 34,992 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. తర్వాత 2019 ఎన్నికల్లో టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సిట్టింగ్ ఎంపీగాఉన్న సీతారాంనాయక్‌ను పక్కనబెట్టి మాజీ మంత్రి రెడ్యానాయక్ కుమార్తె, మాజీ ఎమ్మెల్యే మాలోతు కవితకు టికెట్ కేటాయించారు. నాటి నుంచి పార్టీ పట్ల అసంతృప్తితో ఉన్న సీతారాంనాయక్ పలు సందర్భాల్లో నామినేటెడ్ పదవి కోసం ప్రయత్నించి భంగపడ్డారు. గత అసెంబ్లీ ఎన్నికల్లోనూ అభ్యర్థిత్వం కోసం ఎదురుచూసినా నిరాశే ఎదురైంది. ఈసారి కూడా మహబూబాబాద్ ఎంపీ టికెట్ కోసం ప్రయత్నించినా సిట్టింగ్ ఎంపీ కవితకే ఇవ్వడంతో సీతారాంనాయక్ తన భవిష్యత్ కార్యాచరణపై దృష్టి పెట్టి ఇటీవల కిషన్‌రెడ్డి ఆహ్వానంతో ఢిల్లీ వెళ్లి తరుణ్‌చుగ్ సమక్షంలో బీజేపీలో చేరి అభ్యర్థిత్వాన్ని దక్కించుకున్నారు.





మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

నేషనల్ హైవే అభివృద్ధి పనులపై సమీక్ష

- వీసీలో పాల్గొన్న కలెక్టర్ ప్రావీణ్య, అధికారులు

వరంగల్ కలెక్టరేట్, మార్చి 13 : ల్యాండ్ అక్విజేషన్‌పై ఢిల్లీ నుంచి బుధవారం క్యాబినెట్ సెక్రటరీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో నేషనల్ హైవే 163 అభివృద్ధి పనులు వరంగల్ నుంచి ఖమ్మం, అలాగే కాజీపేట నుంచి విజయవాడ మధ్యన థర్డ్ లైన్ నిర్మాణానికి భూసేకరణ పనులు ఈ నెల 31వ తేదీ లోగా పూర్తి చేస్తామని తెలిపారు. నేషనల్ హైవే, రైల్వేకు సంబంధించి భూసేకరణలో అవార్డు పాస్ అయిన దాదాపు 30 మంది లబ్ధిదారులకు సంబంధించిన రూ.3 కోట్లు బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగిందని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, నర్సంపేట ఆర్డీవో కృష్ణవేణి, ల్యాండ్ అక్విజేషన్ తహసీల్దార్ చంద్రశేఖర్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

వరంగల్ ఆర్డీవోగా సిద్ధం దత్తు

వరంగల్ కలెక్టరేట్, మార్చి 13 : వరంగల్ రెవెన్యూ డివిజన్ ఆఫీసర్‌గా సిద్ధం దత్తు నియమితులయ్యారు. ఇక్కడ ఆర్డీవోగా పనిచేసిన వాసుచంద్ర బదిలీ కాగా, ఆ స్థానంలో సరస్వతిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సరస్వతి ఇప్పటి వరకు బాధ్యతలు చేపట్టలేదు. కాగా, బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన బదిలీల్లో భాగంగా వరంగల్ ఆర్డీవోగా దత్తు నియమితులయ్యారు.

మసీదుల్లో వసతులు కల్పించాలి

- అదనపు కలెక్టర్ సంధ్యారాణి
- ముస్లిం మత పెద్దలు, అధికారులతో సమావేశం

వరంగల్ కల్చరల్, మార్చి 13: రంజాన్ పండుగను పురస్కరించుకుని ముస్లింల ఉపవాస దీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి అన్నారు. జిల్లాలోని మసీదులు, ఈద్గాలలో మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వరంగల్ ముస్లిం మత పెద్దలు, పలువురు ఉన్నతాధికారులతో పండుగ నిర్వహణ ఏర్పాట్లపై కలెక్టరేట్‌లో బుధవారం సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రంజాన్ పర్వదినం సందర్భంగా మసీదులు, ఈద్గాల వద్ద పారిశుధ్యం, మౌలిక వసతులు, విద్యుత్ లైటింగ్‌తో పాటు పోలీసు శాఖ, జీడబ్ల్యూఎంసీ, ఇతర శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేయాలన్నారు. కాగా, ముస్లిం పెద్దలు ఏర్పాట్ల విషయంపై అదనపు కలెక్టర్, అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. సమావేశంలో మునిసిపల్ అదనపు కమిషనర్ అనీఫ్ ఉర్ రషీద్, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మధుసూదన్, ఏసీపీలు నందిరాం నాయక్, సీఎంహెచ్‌వో రాజేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సంధ్యారాణి

ఆపద మిత్ర శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

వరంగల్ కలెక్టరేట్, మార్చి 13: ఆపద మిత్ర శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి సూచించారు. బుధవారం హసన్‌పర్తి మండలం రామారం సమీపంలోని సహ వికాస భవనంలో జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ప్రకృతి విపత్తుల సమయంలో సేవలను అందించేందుకు ఎంపిక చేసిన ఆపద మిత్ర వలంటీర్ల మొదటి బ్యాంచ్ శిక్షణ కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ సంధ్యారాణి ప్రారంభించి మాట్లాడారు. ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని సమాజానికి సేవలు అందించాలన్నారు. ప్రకృతి విపత్తుల సమయంలో ఎదురయ్యే ప్రతికూల పరిస్థితులు, విపత్తుల నిర్వహణ అంశాలపై ఆదప మిత్ర వలంటీర్లు అందించే సేవలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆపద మిత్ర శిక్షణ నోడల్ అధికారి మామిడి భగవాన్‌రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి అశోక్, హనుమకొండ అగ్నిమాపక కేంద్రం అధికారి నాగరాజు, పరకాల అగ్నిమాపక అధికారి రాజేంద్రం, జీడబ్ల్యూఎంసీ డీఎఫ్‌వో శంకర్‌లింగం, ఇండియన్ రెడ్‌క్రాస్ రాష్ట్ర ఈసీ మెంబర్ ఇవి.శ్రీనివాసరావు, శిక్షణార్థులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్‌రావు కన్నుమూత

- వైద్య, సేవా కార్యక్రమాలతో ప్రత్యేక గుర్తింపు



సుధాకర్‌రావు (ఫైల్)

పెద్దవంగర / పాలకుర్తి, మార్చి 13 : పాత చెన్నూరు (ప్రస్తుత పాలకుర్తి) నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ వైద్య ఆరోగ్యశ్రీ ట్రస్టు మాజీ చైర్మన్ డాక్టర్ నెమురుగొమ్ముల సుధాకర్‌రావు(74) అనారోగ్యంతో బుధవారం రాత్రి కన్నుమూశారు. కొన్నిరోజులుగా కిడ్నీ సంబంధ వ్యాధితో బా ధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలోనే బుధవారం రాత్రి గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన రాష్ట్ర మాజీ దేవదాయశాఖ మంత్రి, దివంగత నెమురుగొమ్ముల యతిరాజారావు- ఉమ్మ డివరంగల్ మాజీ జడ్పీ చైర్‌పర్సన్ విమలాదేవి దంపతులకు 1950 ఏప్రిల్ 3న సుధాకర్‌రావు జన్మించారు. ఆయనకు భార్య విజయలక్ష్మి, కూతురు కార్తీక, కుమారుడు వెంకటఅనంతరావు ఉన్నారు.

సుధాకర్‌రావు నేపథ్యం..

1969లో విద్యార్థి దశలోనే తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన సుధాకర్‌రావు పలుమార్లు అరెస్టయ్యారు. ఆయన ఎంబీబీఎస్ వరంగల్ కాకతీయ వైద్యశాలలో, చండీగఢ్‌లో ఎండీ పూర్తి చేశారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఎండోక్రైనాలజిస్ట్‌గా వైద్య సేవలందిస్తున్నారు. ఈక్రమంలో 1975 నుంచి పలు వైద్య సేవా కార్యక్రమాలు నిర్వహించి నియోజకవర్గంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆ తర్వాత రాజకీయాల్లోకి ప్రవేశించి 1999 ఎన్నికల్లో చెన్నూరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థిగా విజయం సాధించారు. ఆ తర్వాత 2004ఎన్నికల్లో మరోసారి టీడీపీ అభ్యర్థిగా బరిలో దిగిన ఆయన ఓటమిపాలయ్యారు. 2009లో మళ్లీ టీడీపీ తరఫున టికెట్ ఆశించినా.. నియోజకవర్గాల పునర్విభజనలో చెన్నూరు పాలకుర్తి నియోజకవర్గంగా మారడంతో మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు పార్టీ టిక్కెట్ ఇవ్వడంతో ఆయన గెలుపునకు కోసం కృషి చేశారు. ఈ నేపథ్యంలో 2010లో కేసీఆర్ సమక్షంలో నాటి టీఆర్ఎస్‌లో చేరిన సుధాకర్‌రావు 2014ఎన్నికల్లో దయాకర్‌రావుపై ఓడిపోయారు. నాటి నుంచి టీఆర్ఎస్‌లోనే కొనసాగిన ఆయన 2023 ఎన్నికల ముందు తెలంగాణ వైద్య ఆరోగ్యశ్రీ ట్రస్టు చైర్మన్‌గా నియమితులయ్యారు.

ఇక వైద్యుడిగా ఉమ్మడి రాష్ట్ర సీఎం స్వర్గీయ ఎన్టీ రామారావుతో పాటు పలురంగాల ప్రముఖులకు ఆయన వైద్య సేవలు అందించారు. ఎమ్మెల్యే నియోజకవర్గంలో రోడ్లు, మౌలికసదుపాయాల కల్పనలో చొరవచూపారు. ఆయన మృతితో పాలకుర్తి నియోజకవర్గంతో పాటు, పెద్దవంగర మండలంలో విషాదం అలముకుంది. గురువారం ఆయన అంత్యక్రియల నిర్వహణకు స్వగ్రామమైన పెద్దవంగర మండలం వడ్డెకొత్తపల్లిలో ఏర్పాట్లు చేస్తున్నారు. సుధాకర్‌రావు మృతి పట్ల మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం భద్రయ్య సంతాపం తెలిపి.. ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.

రేపే బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30	తారకరామ 70ఎంఎం - కాచిగూడ 11.15,2.15

ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,6.00	సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15	వైజయంతి 70ఎంఎం - నాచారం 11.00,2.00,6.00,9.00	మహేశ్వరి 70 - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్ 11.00,2.30	అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్ 11.00,2.15,6.00,9.15	అలంకార్ 70 - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00	సంతోష్ 70ఎంఎం - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30	సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.00	సాయిరంగ 70 - మియాపూర్ 11.00,2.00,6.00,9.00	సాయిరాం 70 - పోచ్చంపల్లి 11.15,2.30
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 11.30,2.15,6.15,9.30	శివశక్తి 70 ఎంఎం - కాప్రా 11.15,2.30,6.15,9.30	శ్రీ సాయిపూజా 70 ఎ/సి - సూరారం 11.00,2.00,6.00,9.00	శ్రీప్రేమ 70ఎంఎం - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,6.15,9.45	శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట 11.00,2.15,6.00,9.15	శ్రీకృష్ణ 70 ఎంఎం - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00	విజేత 70 ఎంఎం - బోరబండ 11.00,2.00,6.00,9.00
తాట్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15	శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.30	శ్రీదేవి 70 - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15	SV సినీస్క్వేర్ 70 - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
రామకృష్ణ 70ఎంఎం - ఆబిడ్స్ 11.30,2.30	శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15	నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30	వెంకటసాయి 70ఎంఎం - కీసర 11.00,2.00,6.00,9.00
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15	రంగ 70 ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.15,6.00,9.15	వెంకటేశ్వర 70 ఎంఎం - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
	శివరంజని 70 - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00	లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00	శెట్టి సినిమా ఎ/సి - చౌదరిగూడ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.10,12.00,5.35	PVR ఎస్2 నోవు - మల్లాపూర్ 10.20PM	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.50,1.35,7.35,10.30	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.30PM
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.05,1.05,4.15,10.25	INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.40PM	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.50,1.35,4.30,7.35,10.30	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.15,1.30
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.30PM	INOX ఎం.పి మాల్ - కాచిగూడ 1.30PM	ఏషియన్ రాధిక - కాప్రా 10.45,4.30,10.40	మూవీటైమ్ - అమీర్‌పేట 7.00PM
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.50,7.50	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 1.35PM	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.40,4.20,10.20	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 11.00AM	INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.50PM	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.45,4.30,7.30,10.35	స్కైమాల్ - సనత్‌నగర్ 1.00PM
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 4.05PM	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.10PM	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.50PM	టివోలి - సికింద్రాబాద్
PVR గలేరియా - పంజాగుట్ట 1.30PM	Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి 4.30PM	సినిమాస్ - బాలానగర్ 10.50PM	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.35AM	Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 4.55PM	సినిమాస్ - చందానగర్ 10.50PM	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 7.35PM	Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 11.00PM	సినీటౌన్ - మియాపూర్ 1.45PM	షా షహెన్‌షా - చింతల్ 11.30,6.15,9.30
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 1.15PM	Cinepolis సుధా - శాలిబండ 1.40PM		మూవీమ్యాక్స్ - మౌలాలి
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 10.20PM	Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.30,5.05		జె.పి.సినిమాస్ - చందానగర్ 10.40,1.30,4.30,7.30,10.35
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 4.10PM	ఏసియన్ సత్యం - అమీర్‌పేట్ 10.25,1.15,7.15,10.20		
	ఏసియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.50,1.35,4.30,7.35,10.30		

వరంగల్	సాయిబాలాజీ - సత్తుపల్లి	సారథి పిక్చర్ ప్యాలెస్ - కమలాపూర్	రామకృష్ణ 70 - షాద్‌నగర్	శ్రీనివాస - చౌటుప్పల్	**మెదక్**
రాధిక ఎ/సి - వరంగల్	సీతారామ - మణుగూరు	చంద్ర 70 - ధర్మపురి	పరమేశ్వరి - కొత్తకోట	లక్ష్మి 70ఎంఎం - మాల్	సాయిదత్త - మెదక్
జెమిని 70 - వరంగల్	కళాంజలి - ఇల్లందు	శ్రీరామ సినిమాస్ - సుల్తానాబాద్	పార్థసారథి - కల్వకుర్తి	మల్లీశ్వరి - తిరుమలగిరి	శ్రీనివాస - సిద్దిపేట
అమృత 70 - హన్మకొండ	వెంకటరామ 70 - తల్లాడ	ఎస్.ఆర్ సినిమాస్ - మంథని	వనయాంబ - ముక్తిపాడు	వసుంధర - భువనగిరి	నటరాజ్ - సంగారెడ్డి
శ్రీకృష్ణ క.మం - జనగాం	వాసవి 70ఎంఎం - మధిర	**నిజామాబాద్**	భువనేశ్వరి 70 - ఐజా	పద్మావతి - దామరచర్ల	మహేశ్వరి - సదాశివపేట
జయశ్రీ - నర్సంపేట్	శివం 70 ఎ/సి - సారపాక	దేవి 70 - నిజామాబాద్	రాఘవేంద్ర - మక్తల్	వెంకటరమణ - నేరేడుచర్ల	మోహన్ - జహీరాబాద్
ఆనంద్ - భూపాలపల్లి	బాలాజీ - కల్లూరు	ప్రియా డీలక్స్ - కామారెడ్డి	వెంకటేశ్వర - కొల్లాపూర్	విజయలక్ష్మి - నాంపల్లి	తిరుమల ఎ/సి - గజ్వేల్
కాకతీయ 70 - పరకాల	లక్ష్మీశ్రీనివాస ఎ/సి - అశ్వరావుపేట	వెంకటేశ్వర - బాన్సువాడ	రాఘవేంద్ర - దేవరకద్ర	వెంకటేశ్వర 70 - కోదాడ	సాయి డీలక్స్ - నర్సాపూర్
రామకృష్ణ - తొర్రూర్	**కరీంనగర్**	పరమేశ్వర - బిచుకుంద	వెంకటేశ్వర - ఆమనగల్	అంబిరెడ్డి 70 - ఆలియా	వెంకటేశ్వర - నారాయణఖేడ్
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ	శివ - కరీంనగర్	శ్రీకృష్ణ ఎ/సి - నందిపేట	శ్రీనివాస 70 - కడ్తల్	వెంకటేశ్వర 70 - వలిగొండ	**రంగారెడ్డి**
బాలాజీ ఎ/సి - ములుగు	ప్రతిమ - కరీంనగర్	వెంకటేశ్వర - పిట్లం	రమణ - నాగర్‌కర్నూల్	**ఆదిలాబాద్**	సినీమ్యాక్స్ - వికారాబాద్
వెంకటేశ్వర 70 - చేర్యాల	శ్రీనివాస - గోదావరిఖని	వెంకటేశ్వర - దర్పల్లి	**నల్గొండ**	నటరాజ్ - ఆదిలాబాద్	శ్రీతిరుమల ఎ/సి - తాండూరు
మోహన్ 70 - కె.సముద్రం	బాలాజీ - జగిత్యాల	బృంధావన్ - ఆర్మూర్	నటరాజ్ - నల్గొండ	జెమిని - మంచిర్యాల	శారద ఎ/సి - పరిగి
సూర్య క.మం. - నెక్కొండ	నటరాజ్ - సిరిసిల్ల	రామప్రతాప్ - నాగిరెడ్డిపేట	రాఘవ - మిర్యాలగూడ	తిరుమల ఎ/సి - నిర్మల్	మణికంఠ - చేవెళ్ళ
మోహనరంగ - పసర	లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి	**మహబూబ్‌నగర్**	ఈశ్వర్ మూవీ - సూర్యపేట	రామకృష్ణ - బెల్లంపల్లి	**రాయచూర్**
లక్ష్మి 70 ఎ/సి - డోర్నకల్	వెంకటేశ్వర క.మం - హుస్నాబాద్	తిరుమల - మహబూబ్‌నగర్	తిరుమల - సూర్యపేట	వెంకటరమణ - కాగజ్‌నగర్	పద్మనాభ - రాయచూర్
దుర్గ 70 ఎ/సి - బోనకల్	కిన్నెర 70 ఎ/సి - కోరుట్ల	వెంకటేశ్వర 70 - గద్వాల్	విక్రోస్ ఎ/సి - మిర్యాలగూడ	మహానంది - లక్సెట్టిపేట	శరణబసవేశ్వర - సింధనూర్
ఖమ్మం	సంగీత 70 - పెద్దపల్లి	దేవి 70ఎంఎం - జడ్చర్ల	విష్ణురాం ఎ/సి - కోదాడ	కమల ఎ/సి - భైంసా	లక్ష్మి 70ఎంఎం - దేశాయిక్యాంప్
ఆదిత్య 70ఎంఎం - ఖమ్మం	అన్నపూర్ణ - హుజూరాబాద్	మనోహర్ - నారాయణపేట్	సుజన ఎ/సి - చిట్యాల	శ్రీనివాస - చెన్నూర్	చంద్రహాస్ 70 - గంగావతి
పూర్ణ - కొత్తగూడెం	మురళీ డీలక్స్ - జమ్మికుంట	సాయిరాం 70 - అచ్చంపేట్	రామకృష్ణ - నకిరేకల్	వెంకటేశ్వర - మంచిర్యాల	స్మార్ట్‌మూవీస్ - సిర్పూర్‌జంక్షన్
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం	శ్రీరాజరాజేశ్వరి - వేములవాడ		మనోజ్ - దేవరకొండ	పిక్చర్‌హౌస్ - అసిఫాబాద్	

BHUVANESHWARI PICTURES

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ ఎ/సి - మూసాపేట్

ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.25am	ఎం.పి మాల్ - కాచిగూడ 11.10am
పివిఆర్ - ఎర్రమంజిల్ 5.35pm	జిఎస్ఎమ్ - మదీనగూడ 1.20pm
పివిఆర్ - ముసారాంబాగ్ 5.45pm	నెక్లెస్ సత్వ - కవాడిగూడ 11.10am

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎస్2 నోవు - మల్లాపూర్	ఏషియన్ రాధిక - కాప్రా
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
గలేరియా - పంజాగుట్ట	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
ఐకాన్ - హైటెక్‌సిటీ	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి	జె.పి.సినిమాస్ - చందానగర్

శాంతి 70ఎంఎం ఎ/సి - మధిర | మరియు మీ అభిమాన థియేటర్లలో

SRI LAKSHMI PICTURES 9885291789

రేపే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

మహాలక్ష్మి 70ఎంఎం ఎ/సి - కొత్తపేట 11.15,2.30

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 2.05pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.50pm
PVR గలేరియా - పంజాగుట్ట 11.00am
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 2.05pm
PVR ఎస్2 నోవు - మల్లాపూర్ 1.30pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 1.40pm
INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 11.20am
Cinépolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 12.00pm
మీరజ్ సినిమాస్ - చందానగర్ 5.15pm

ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	ఏషియన్ రాధిక - కాప్రా	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సినీ ప్లానెట్ - కొంపల్లి	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్

SRI VIJAYA FILMS

SUPER HIT నేడే చూడండి



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00.2.15.6.00.9.15

మల్లికార్జున 70ఎంఎం - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30	రేపటి నుండి
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	ఈశ్వర్ - అత్తాపూర్
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.15,6.00,9.15	గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ
వెంకటరమణపద్మావతి 70 ఎ/సి - కాచిగూడ 11.15,2.30	BR హైటెక్ 70 - మాదాపూర్
లక్ష్మీకళ సినీప్లెడ - మూసాపేట్ 11.15,2.15,6.15,9.00	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
టివోలి 70ఎంఎం - సికింద్రాబాద్ 10.50,1.45,7.45	జ్యోతి 70ఎంఎం - ఆర్.సి.పురం
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.15,4.30,10.40	సుష్మ 70ఎంఎం - వనస్థలిపురం
సినీటౌన్ - మియాపూర్ 10.15,7.30,7.40	భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల
తాట్కూరి 70 - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00	సూపర్ 70ఎంఎం - బాలాపూర్
	ముకుంద్ - మేడ్చల్

విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.45pm | స్వప్న ఎ/సి - కాటెదాన్ 2.15pm

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.45,2.30,8.20,11.00	ఎం.పి మాల్ - కాచిగూడ 10.20,4.30,7.40,10.40	ఏషియన్ రాధిక - కాప్రా 1.30,7.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.05,1.15,4.05,7.15,10.30	జిఎస్ఎమ్ - మదీనగూడ 10.00,1.20,7.40,10.40	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.45,4.30,7.35
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.15,4.55,7.55,11.00	నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.10,4.10,7.30,10.40	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.30,1.30,4.15,7.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,1.15,4.30,7.45,11.00	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.10,4.00,7.15,10.30	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.00,4.15,10.30
ఆర్.కె. - బంజారాహిల్స్ 10.15,4.30,7.45	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.15,4.20,7.45,11.00	సినిమాస్ - బాలానగర్ 10.00,4.15,10.30
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.00,1.25,7.40,10.55	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.00,1.15,7.50,11.05	సినిమాస్ - చందానగర్ 10.00,7.15,10.30
గలేరియా - పంజాగుట్ట 10.05,1.20,7.35,10.50	మంత్రామాల్ - అత్తాపూర్ 10.00,1.15,7.45,11.00	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.15,10.15
ఐకాన్ - హైటెక్‌సిటీ 9.50,1.05,7.45,11.00	సుధా - శాలిబండ 10.00,1.40,4.25,10.50	మూవీటైమ్ - అమీర్‌పేట 1.00,5.00,7.00
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.10,4.25,7.40,10.55	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,1.15,7.45,11.00	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.30,4.15,7.15,10.15
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.25,1.40,7.45,11.00	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.15,1.10,7.30,10.30	స్కైమాల్ - సనత్‌నగర్ 10.30,4.00,9.30
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 10.10,4.50,11.05	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.55,1.35,7.30,10.30	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 2.15,9.15
అట్రియమ్ - గచ్చిబౌలి 10.00,7.45,11.00	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.30,4.30,10.10	షా షహెన్‌షా - చింతల్ 2.15pm
ఎస్2 నోవు - మల్లాపూర్ 10.00,4.15,10.30	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.30,1.15,4.20,7.35,10.30	మూవీమ్యాక్స్ - మౌలాలి 10.30,1.30,4.30,7.30,10.30
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.10,4.20,7.35,10.50		జె.పి.సినిమాస్ - చందానగర్ 10.50,1.30,7.30,10.20

రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00AM | తాట్కూరి - ఇసిఐఎల్ 2.00PM

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.15,2.50	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 1.25pm
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 1.25pm	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 11.10pm
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 7.30pm	సినీ ప్లానెట్ - కొంపల్లి 4.30pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 8.00pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00am
ఆర్.కె. - బంజారాహిల్స్ 4.40pm	ఏషియన్ రాధిక - కాప్రా 10.50am
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 4.10pm	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.00am
గలేరియా - పంజాగుట్ట 4.35pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 7.20pm
ఐకాన్ - హైటెక్‌సిటీ 8.00pm	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 3.10pm
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 5.00pm	సినిమాస్ - బాలానగర్ 4.30pm
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 4.10pm	సినిమాస్ - చందానగర్ 4.20pm
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 4.30pm	సినీటౌన్ - మియాపూర్ 10.50pm
అట్రియమ్ - గచ్చిబౌలి 1.20pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.40pm
ఎస్2 నోవు - మల్లాపూర్ 4.50pm	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.45,4.45
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.40pm	మూవీటైమ్ - అమీర్‌పేట 2.00,7.45
ఎం.పి మాల్ - కాచిగూడ 1.45pm	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.00,6.00
జిఎస్ఎమ్ - మదీనగూడ 7.40pm	స్కైమాల్ - సనత్‌నగర్ 7.30pm
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 7.50pm	టివోలి - సికింద్రాబాద్ 11.00am
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.30pm	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00am
మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.55pm	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 3.10pm	షా షహెన్‌షా - చింతల్
మంత్రామాల్ - అత్తాపూర్ 1.55pm	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 1.30pm
సుధా - శాలిబండ 8.05pm	మూవీమ్యాక్స్ - మౌలాలి 4.00pm
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 1.55pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 4.25pm

జెమిని - వరంగల్	శ్రీనివాస - కరీంనగర్	గీతా - నిజామాబాద్	గోల్డ్ - మంచిర్యాల
ఎస్2 - వరంగల్	ప్రతిమ - కరీంనగర్	వేణు - నిజామాబాద్	విక్టోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
శ్రీదేవి - హన్మకొండ	మల్టిప్లెక్స్ - గద్వాల్	జేఆర్ మాల్ - ఆర్మూర్	విష్ణురాం - కోదాడ
సాయిరాం - ఖమ్మం	తిరుమల - మహబూబ్‌నగర్	తిరుమల - సూర్యపేట	జిహెచ్‌ఆర్ - కోదాడ
			మీరజ్ - రాయచూర్

BHIMAA SHIVA THANDAVAM నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,2.45,6.25,9.30	ASIAN తారకరామ - కాచిగూడ 11.15,2.15
అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30	కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.30,2.45,6.30,9.45	అలంకార్(ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ ఎ/సి - మియాపూర్ 11.00,2.15,6.00,9.15	ASIAN ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00	SV సినీస్క్వేర్ ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.35,1.00,1.30,4.20,7.15,10.20	పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 10.30,1.25,4.30,7.35,10.40	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.40,1.40,4.45,7.30,10.30
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.20,1.25,4.40,7.40,7.25,10.25	ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 10.30,1.35,4.40,7.45,10.50	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.50,1.45,4.45,7.40,10.30
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.15,12.00,2.45,8.15,11.00	అట్రియమ్ - గచ్చిబౌలి 10.30,1.35,4.40,7.45,10.50	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15,9.15
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.30,1.30,4.30,7.40,10.40	ఎస్2 నోవు - మల్లాపూర్ 10.30,1.35,4.40,7.45,10.50	షా షహెన్‌షా - చింతల్ 11.15,6.15,9.15
ఎం.పి మాల్ - కాచిగూడ 10.15,1.40,7.40,10.40	మూవీటైమ్ - అమీర్‌పేట 11.00,4.30,7.00,10.00	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.50,1.45,4.45,7.40,10.30
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.30,1.25,4.30,7.40,10.40	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 9.30,12.00,5.30,8.00,10.55	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.50,1.45,4.45,7.40,10.30
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.30,1.40,4.40,7.40,10.50	స్కైమాల్ - సనత్‌నగర్ 10.15,1.00,7.00	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 10.15,1.20,4.30,7.40,10.50
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.30,1.40,4.40,7.40,10.50	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.30,1.40,4.50,8.00,11.10	సినిమాస్ - బాలానగర్ 10.15,1.20,4.30,7.40,10.50
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.30,1.30,4.40,7.45,10.50	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.30,1.40,4.50,8.00,11.10	సినిమాస్ - చందానగర్ 10.15,1.20,4.30,7.40,10.50
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.10,1.15,1.45,4.20,7.25,10.30,11.00	మంత్రామాల్ - అత్తాపూర్ 10.30,1.40,4.50,8.00,11.10	సినీటౌన్ - మియాపూర్ 10.40,1.50,8.00,11.00
ఆర్.కె. - బంజారాహిల్స్ 11.00,2.00,8.05,11.00	సుధా - శాలిబండ 10.30,1.40,4.50,8.00,11.10	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.40,1.50,8.00,11.00
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.30,1.25,4.30,7.35,10.40	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.30,1.40,4.50,8.00,11.10	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.20,1.15,4.40,7.45,10.45
గలేరియా - పంజాగుట్ట 10.15,1.05,4.10,7.15,10.20	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40,1.40,4.30,7.40,10.30	టివోలి - సికింద్రాబాద్ 11.00,4.40,10.40
ఐకాన్ - హైటెక్‌సిటీ 10.30,1.35,4.40,7.45,10.50	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,1.45,4.45,7.40,10.30	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,1.40,7.30
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.30,1.25,4.30,7.35,10.40	ఏషియన్ రాధిక - కాప్రా 10.40,1.30,4.30,7.40,10.30	మూవీమ్యాక్స్ - మౌలాలి 9.30,12.30,3.30,6.30,9.30

ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30	శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00	శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 6.30,9.30	జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం 11.00,2.00,6.00,9.00	స్వప్న 70ఎంఎం - కాటేదాన్ 11.15,6.15,9.00
రామకృష్ణ 70ఎంఎం ఎ/సి - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15	మహాలక్ష్మి 70 - కొత్తపేట 11.15,2.30,6.15,9.45	శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30	లక్ష్మి - కర్మన్‌ఘాట్ 6.15,9.30	శ్రీకృష్ణ 70ఎంఎం - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00	శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15	శివరంజని 70ఎంఎం - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
తాట్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00	BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.15,6.00,9.15	లక్ష్మి క.మం 70 ఎ/సి - అల్వాల్ 11.00,2.00,6.00,9.00
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00	విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00	మహేశ్వరి 70 - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
శివశక్తి 70 ఎంఎం - కాప్రా 11.00,2.00,6.00,9.00	సంతోష్ 70 ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00	వెంకటసాయి ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి 70 - చిలకలగూడ 11.00,2.30,6.00,9.30	శ్రీ సాయిపూజా 70 ఎ/సి - సూరారం 11.00,2.00,6.00,9.00	వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00

GLOBAL CINEMAS LLP

రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 6.00,9.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 10.30AM | తాట్కూరి - ఇసిఐఎల్ 11.00AM

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.15PM	INOX ఎం.పి మాల్ - కాచిగూడ 2.00PM	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 4.35PM
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 4.15PM	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 5.00PM	సినిమాస్ - బాలానగర్ 1.50PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.50PM	INOX నెక్లెస్ సత్వ - కవాడిగూడ 1.40PM	సినిమాస్ - చందానగర్ 1.30PM
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.15PM	INOX అశోకా - కూకట్‌పల్లి వై జంక్షన్ 2.00PM	సినీటౌన్ - మియాపూర్ 2.00PM
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 2.15PM	Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.50PM	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 4.30PM
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.50PM	Cinepolis సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 2.15PM	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.45PM
PVR గలేరియా - పంజాగుట్ట 10.50PM	Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 11.15AM	మూవీటైమ్ - అమీర్‌పేట 11.00,4.15
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 1.50PM	Cinepolis సుధా - శాలిబండ 12.00PM	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 1.30PM
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 8.05PM	Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 2.25PM	స్కైమాల్ - సనత్‌నగర్ 2.15PM
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 8.15PM	సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.10PM	టివోలి - సికింద్రాబాద్ 1.00PM
PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 1.45PM	సినీ ప్లానెట్ - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 1.25PM	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00AM	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 4.00PM
PVR ఎస్2 నోవు - మల్లాపూర్ 7.35PM	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి 1.00PM
INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 1.35PM	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.25PM	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.45AM

జెమిని - వరంగల్	శ్రీనివాస - కరీంనగర్	గీతా - నిజామాబాద్	గోల్డ్ - మంచిర్యాల
ఎస్2 - వరంగల్	ప్రతిమ - కరీంనగర్	వేణు - నిజామాబాద్	విక్టోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
శ్రీదేవి - హన్మకొండ	మల్టిప్లెక్స్ - గద్వాల్	జేఆర్ మాల్ - ఆర్మూర్	విష్ణురాం - కోదాడ
సాయిరాం - ఖమ్మం	తిరుమల - మహబూబ్‌నగర్	తిరుమల - సూర్యపేట	జిహెచ్‌ఆర్ - కోదాడ
			మీరజ్ - రాయచూర్

రేపే బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30AM	ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్
తాట్కూరి 70ఎంఎం - ఇసిఐఎల్ 6.15PM	11.00,2.00,6.00,9.00

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.00pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.50pm
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 4.20pm
PVR ఎస్2 నోవు - మల్లాపూర్ 4.50pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 11.20am
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.25pm
మీరజ్ సినిమాస్ - చందానగర్ 8.15pm
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 4.30pm

సాయిరాం 70 - ఖమ్మం	వెంకటేశ్వర - తొర్రూరు	నారాయణ 70 - హుసన్‌పర్తి	రాజశ్రీ 70 - రాయికల్
తిరందాస్ 70 - కరీంనగర్	నేషనల్ 70 - కల్వకుర్తి	తారా 70 - మోత్కూర్	శ్రీకృష్ణ 70 - మర్పల్లి
నటరాజ్ - నిజామాబాద్	శ్రీనివాస 70 - చొప్పదండి	శాంతామహల్ - కాండూర్	హరిహర - జమ్మికుంట
శ్రీనివాస 70ఎంఎం - మహబూబ్‌నగర్	భవాని 70 - కొత్తకోట	జయ డీలక్స్ - పరకాల	సత్యలక్ష్మి - అచ్చంపేట
అలంకార్ - సూర్యాపేట	శ్రీనివాస 70 - వనపర్తి	సాయిదత్త 70 - మెదక్	భారతీయ క.మం - వర్ధన్నపేట
	రుబీచ 70 - కారేపల్లి	సినీమ్యాక్స్ - జహీరాబాద్	అమర్ ఎ/సి - గంగావతి

NAVODAYA PICTURES 9505093322, 9848028739

వినోద్ కబ్జాలపై కేసీఆర్ మాట్లాడరేం?

- బీఆర్ఎస్ పాలనలో భూ కబ్జాలు, అరాచకాలు
- ఆరు గ్యారెంటీలపై మోసం చేసిన కాంగ్రెస్‌కు..

బీఆర్ఎస్ గతే పడుతుంది: బండి సంజయ్



కరీంనగర్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): మాజీ ఎంపీ వినోద్ కుమార్ స్వాహా చేసిన రూ.500 కోట్ల విలువైన భూదాన్ భూములపై కేసీఆర్ ఎందుకు నోరు మెదపడం లేదని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో కరీంనగర్‌లో బీఆర్ఎస్ నేతలు చేసిన అరాచకాలు, భూ కబ్జాల బాగోతం ఇటీవల వెలుగులోకి రావడం.. ఫలితంగా ఆరుగురు కార్పొరేటర్లు జైలుకు వెళ్లడం నిజం కాదా..? అని ప్రశ్నించారు. బుధవారం కరీంనగర్‌లో సంజయ్ మీడియాతో మాట్లాడారు. కేసీఆరే పెద్ద అవినీతి పరుడని.. కేంద్ర మంత్రిగా ఈఎస్ఐ, సహారా కుంభకోణాల్లో ఉన్నారని సంజయ్ ఆరోపించారు. కేసీఆర్ అవినీతి నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు తెలియడంతో రాజీనామా చేయాలని కోరింది నిజం కాదా..? అని ప్రశ్నించారు. అప్పుడు రాజీనామా చేసిన కేసీఆర్.. తెలంగాణ కోసమే చేశానని డ్రామాలు ఆడారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రమాదకరమని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ(ఎన్డీఎస్ఏ) నివేదిక ఇచ్చినా.. అందుకు బాధ్యుడైన కేసీఆర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ఆరు గ్యారెంటీలకు ఆమోదం తెలపకపోవడం సిగ్గుచేటన్నారు. ఆరు గ్యారెంటీలపై మోసం చేసిన కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ గతే పడుతుందని విమర్శించారు.

బీఆర్ఎస్ పార్టీని వీడుతున్నా: కోనేరు కోనప్ప

కాగజ్‌నగర్, మార్చి 13: ఇటీవల జరిగిన బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తు వ్యవహారంతోనే తాను పార్టీని వీడితున్నట్లు బీఆర్ఎస్ ఆసిఫాబాద్ జిల్లా జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తెలిపారు. బుధవారం ఆయన కాగజ్‌నగర్‌లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో తన ప్రత్యర్థి బీఎస్పీ అధినేత ఆర్ఎస్ ప్రవీణ్ ఉండగా, ఎంపీ ఎన్నికల కోసం నాలుగు రోజుల క్రితం బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తు పెట్టుకోవడాన్ని తాను జీర్ణించుకోలేక పోతున్నానని అన్నారు. సిర్పూరు నియోజకవర్గ కార్యకర్తలు, అభిమానుల అభీష్టం మేరకు తాను పార్టీ మారేందుకు నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. బీఆర్ఎస్ అభివృద్ధికి ఎనలేని కృషి చేసినా పొత్తు వ్యవహారంతోనే పార్టీని వీడాల్సి వస్తోందని చెప్పారు. గురువారం కాగజ్‌నగర్‌లో జరిగే కార్యక్రమంలో కాంగ్రెస్‌లో చేరుతానని తెలిపారు. 2023 ఎన్నికల్లో సిర్పూరు నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ తరుపున కోనప్ప, బీజేపీ నుంచి డాక్టర్ హరీష్‌బాబు, బీఎస్పీ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ నుంచి రావి శ్రీనివాస్ పోటీ పడ్డారు. ఈ ఎన్నికల్లో కోనప్ప మూడువేల ఓట్ల తేడాతో బీజేపీ అభ్యర్థి డాక్టర్ హరీష్‌బాబు చేతిలో ఓడిపోయారు. కోనప్ప 2004లో కాంగ్రెస్, 2014లో బీఎస్పీ, 2018 బీఆర్ఎస్ తరుపున గెలుపొందారు.

రెండో సీటూ ఇవ్వండి..!

- బీఆర్ఎస్‌కు బీఎస్పీ ప్రతిపాదన
- నాగర్‌కర్నూల్‌కు ఓకే.. ఆదిలాబాద్‌పై ఆలోచిద్దామన్న కేసీఆర్!
- ఇరుపార్టీలు మరోసారి భేటీ అయ్యే చాన్స్

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్‌తో పొత్తులో భాగంగా రెండు స్థానాల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని బీఎస్పీ ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. త్వరలోనే ఎన్నికల షెడ్యూల్ వెలువడనున్న నేపథ్యంలో పొత్తు, ఆయా స్థానాలపై ఏకాభిప్రాయం కుదుర్చుకునేందుకు బుధవారం నందినగర్‌లోని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాసంలో ఆయనతో బీఎస్పీ కేంద్ర సమన్వయకర్త, ఎంపీ రాంజీగౌతమ్‌తోపాటు రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సమయావేశమయ్యారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానంపై ఇరు పార్టీల నేతలు చర్చలు జరిపారు. పొత్తులో భాగంగా.. బీఆర్ఎస్‌ను నాగర్‌కర్నూల్‌తోపాటు ఆదిలాబాద్ సీట్లను బీఎస్పీ కోరినట్లు సమాచారం. అయితే నాగర్‌కర్నూల్ స్థానం ఇచ్చేందుకు సుముఖత చూపిన కేసీఆర్.. ఆదిలాబాద్ గురించి ఆలోచించి నిర్ణయం తీసుకుందామని చెప్పినట్లు తెలిసింది. బీఎస్పీకి కేటాయించే స్థానాలపై పూర్తి స్పష్టతరాని కారణంగా.. ఇరు పార్టీలు మరోసారి భేటీ కానున్నాయని సమాచారం. ఒకట్రెండు రోజుల్లో అన్ని విషయాలపై ఓ నిర్ణయానికి వచ్చే అవకాశముందని తెలుస్తోంది.

కుటుంబం ఉసురుతీసిన 9 మందిపై కేసు

- నిందితుల్లో ఐదుగురు విలేకర్లు, హోంగార్డు
- ముగ్గురి అరెస్టు.. మిగతావారి కోసం గాలింపు
- వేధింపులు భరించలేక ఈ నెల 3న

ముగ్గురు పిల్లల్ని చంపి ఆత్మహత్య చేసుకున్న తండ్రి

నార్సింగ్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): బ్లాక్‌మెయిలింగ్, బెదిరింపులకు తాళలేక ఓ వ్యక్తి చిన్నపిల్లలైన ముగ్గురు కొడుకుల్ని చంపి, తాను ఆత్మహత్య చేసుకున్న కేసులో మొకిలా పోలీసులు ఐదుగురు విలేకరులు, హోంగార్డు సహా 9 మందిపై కేసు నమోదు చేశారు. వీరిలో ముగ్గుర్ని అరెస్టు చేసినట్టు రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ విలేకర్ల సమావేశంలో తెలిపారు. ఈ నెల 3న శంకర్‌పల్లి మండలం టంగుటూరు గ్రామంలో నీరటి రవి అనే వ్యక్తి తన ముగ్గురు పిల్లలను హత్య చేసి, తాను ఆత్మహత్య చేసుకున్నాడు. రవి జీఎస్ఎన్ కంపెనీలో మనీ సర్క్యులేషన్ స్కీమ్‌లో కొంతమంది చేత డబ్బులు పెట్టించాడు. అయితే ఆ కంపెనీ నుంచి డబ్బులు తిరిగి రాలేదు. ఈ విషయం తెలిసి ఈ ఐదుగురు విలేకర్లు రవిని బెదిరించారు. తమకు డబ్బులివ్వాలని డిమాండ్ చేశారు. రవి తన వద్ద డబ్బులు పెట్టిన నాగరాజు అనే హోంగార్డు, అతని భార్య మనీలాకు రెండు ప్లాట్లకు సంబంధించిన డాక్యుమెంట్లు ఇచ్చినప్పటికీ వారు కూడా తీవ్రంగా ఒత్తిడి చేశారు. తిరుపతిరావు, రామకృష్ణ అనే వ్యక్తులు, నాగరాజు, మనీలాతో పాటు విలేకర్లు కురమ శ్రీనివాస్ (ఈనాడు), మంగళి శ్రీనివాస్ (ఆంధ్రజ్యోతి), వడ్డె మహేశ్ (నమస్తే తెలంగాణ), సిరిపురం శ్రీనివాస్‌రెడ్డి (వార్త), సనికె ప్రవీణ్ కుమార్ (సాక్షి)పై కేసు నమోదు చేశామని డీసీపీ తెలిపారు. విషయం తెలిసి ఆంధ్రజ్యోతి యాజమాన్యం వారం రోజుల క్రితమే మంగళి శ్రీనివాస్‌ను తొలగించింది. ప్రవీణ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, నాగరాజును అరెస్టు చేసిన పోలీసులు... మిగతా వారి కోసం గాలిస్తున్నారు.

మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థిగా మర్రి?

నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేతో కొనసాగుతున్న సంప్రదింపులు



ఒకట్రెండు రోజుల్లో ప్రకటన!

నాగర్‌కర్నూల్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి త్వరలోనే హస్తం గూటికి చేరనున్నట్లు రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. బుధవారం నాగర్‌కర్నూల్ మునిసిపాలిటీలో ఏడుగురు బీఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఈ వాదనకు మరింత బలం చేకూరింది. శాసనసభ ఎన్నికలు ముగిసినప్పటి నుంచి మర్రి జనార్దన్‌రెడ్డి పార్టీ మార్పుపై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. బీజేపీ, కాంగ్రెస్ నుంచి ఆయనకు ఆహ్వానాలు అందాయి. జహీరాబాద్ నుంచి బీజేపీ తరఫున లోక్‌సభకు పోటీ చేయాల్సిందిగా ఆ పార్టీ నేతలు సంప్రదింపులు జరిపారు. అదేసమయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన మర్రి జనార్దన్‌రెడ్డి.. బీజేపీ నాయకులు తనను సంప్రదించిన మాట వాస్తవమేనన్నారు. కార్యకర్తలు, శ్రేయోభిలాషులతో చర్చించకుండా తాను నిర్ణయం తీసుకోబోనని చెప్పారు. అయితే, మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థిగా జనార్దన్‌రెడ్డిని ప్రకటించనున్నట్లు బలంగా ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్ నుంచి మల్కాజిగిరి లేదా మహబూబ్‌నగర్ స్థానాల్లో పోటీ చేయాలని ఆఫర్ ఉన్నా.. జనార్దన్‌రెడ్డి ఆసక్తి చూపడం లేదని సమాచారం. ఈ క్రమంలో ఆయన్ను మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించడం లాంఛనమేనని తెలుస్తోంది. కాగా, పార్టీ మారే అంశంపై జనార్దన్ రెడ్డి మాత్రం స్పష్టత ఇవ్వడం లేదు. కాంగ్రెస్, బీజేపీలు తనను సంప్రదిస్తున్నా.. తాను ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెబుతున్నారు. ఒకటి రెండు రోజుల్లోనే ఈ విషయంపై కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.

అధిష్ఠానం మాటే.. మా మాట!

- అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ నేతలు

లోక్‌సభ ఎన్నికలకు కాంగ్రెస్ అధిష్ఠానం ఎవరిని అభ్యర్థిగా ఎంపిక చేస్తే వారిని గెలిపించుకుంటామని ఆ పార్టీ నేతలు స్పష్టం చేశారు. ఈ మేరకు రాష్ట్రంలోని 13 లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అభ్యర్థులు, డీసీసీ అధ్యక్షులతో కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ గాంధీభవన్‌లో బుధవారం భేటీ అయ్యారు. టికెట్ల కేటాయింపుపై అభిప్రాయాలు సేకరించారు. ఇందులో భాగంగా మెజారిటీ నేతలు అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. కొద్ది మంది మాత్రం ఫలానా అభ్యర్థి అయితే సామాజికంగా, ఆర్థికంగా సరైన పోటీదారు అని అభిప్రాయాలు చెప్పారు. ఇదిలాఉంటే, ఆయా నియోజకవర్గాలకు చెందిన ఆశావహులు.. తమ పేరును ప్రతిపాదించాలని పార్టీ నేతలను ఫోన్లు, మెసేజ్‌ల ద్వారా విజ్ఞప్తి చేయడం కొసమెరుపు.

అధినేత వద్దకు ఆరూరి

వరంగల్ టు హైదరాబాద్.. హైడ్రామా.. బీజేపీలో చేరొద్దంటూ బుజ్జగించేందుకు వెళ్లిన ఎర్రబెల్లి, సారయ్య, బీఆర్ఎస్ నేతలు



ఆరూరిని బీఆర్ఎస్ నేతలు తీసుకెళుతుండగా అడ్డుకుంటున్న అనుచరులు

హైదరాబాద్/వరంగల్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): బీజేపీలో చేరేందుకు సిద్ధమైన బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ ఇంటి వద్ద హైడ్రామా చోటు చేసుకుంది. బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి, బీజేపీలో చేరనున్నట్లు ప్రకటించేందుకు బుధవారం ఉదయం ఆయన ఏర్పాట్లు చేసుకోగా.. బీఆర్ఎస్ నేతలు ఆయన్ను పార్టీ అధినేత కేసీఆర్ వద్దకు తీసుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో రమేశ్ అనుచరులు, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య తోపులాట జరిగి, ఉద్రిక్తతకు దారి తీసింది. పార్టీలో తనకు అన్యాయం జరిగిందని, ఈ సమయంలో తన నిర్ణయాన్ని మార్చుకోలేనని రమేశ్ చెప్పినా బీఆర్ఎస్ నేతలు వినిపించుకోకపోవడం, మార్గం మధ్యలో బీజేపీ నాయకులు వారి వాహనాలను అడ్డుకొని ఆందోళన చేపట్టడం.. కలకలం రేపింది. ఆరూరి కిడ్నాప్ అంటూ సోషల్‌మీడియాలో ఈ విషయం వైరల్ కావడంతో వరంగల్ నుంచి బయలుదేరిన వీరి వాహనాలు హైదరాబాద్ చేరుకునే దాకా ఉత్కంఠ కొనసాగింది. బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆరూరి రమేశ్ బుధవారం బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి, సాయంత్రం ఢిల్లీకి వెళ్లి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా సమక్షంలో పార్టీలో చేరాలని భావించారు. అనుకున్నట్లుగానే వరంగల్‌లోని తన నివాసం వద్ద ముఖ్య అనుచరులతో సమావేశమైన ఆరూరి.. పార్టీలో తనకు గుర్తింపు దక్కడం లేదని, మళ్లీ పార్టీ నుంచి ఎంపీగా పోటీ చేసినా తనను ఓడిస్తారంటూ కన్నీటి పర్యంతమయ్యారు. ఉదయం 11గంటల సమయంలో మీడియాతో మాట్లాడేందుకు ఆయన ఇంట్లో నుంచి బయటకు వస్తుండగా.. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, బీఆర్ఎస్ నేతలు నాగుర్ల వెంకటేశ్వర్‌రావు, సుందర్‌రాజ్ అక్కడికి చేరుకున్నారు. 'ఒక్క నిమిషం మాట్లాడుదాం' అంటూ ఇంట్లోకి తీసుకెళ్లారు. బీజేపీలోకి వెళ్తే భవిష్యత్తు ఉండదని, పార్టీ మారొద్దని బుజ్జగించేందుకు ప్రయత్నించారు. అంతలోనే మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తన అనుచరులతో కలిసి అక్కడికి చేరుకుని, రమేశ్ భుజంపై చేయి వేసి కేసీఆర్ వద్దకు వెళ్దామంటూ బయటకు తీసుకొచ్చారు. ఈ క్రమంలో ఆరూరి మద్దతుదారులు, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య తోపులాట జరిగింది. ఆరూరి అనుచరులు కారుకు అడ్డుగా నిలబడి నినాదాలు చేశారు. చివరకు ఉద్రిక్తత మధ్య రమేశ్‌ను తీసుకుని హైదరాబాద్‌కు బయల్దేరగా.. మార్గమధ్యలోని జనగామ జిల్లా పెంబర్తి వద్ద బీజేపీ నాయకులు వారి వాహనాన్ని అడ్డుకొని ఆందోళనకు దిగారు. బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి ఆధ్వర్యంలో 50మంది కార్యకర్తలు ఆరూరి రమేశ్‌ను బలవంతంగా కారులో నుంచి కిందకు దించారు. ఈ పెనుగులాటలో ఆరూరి రమేశ్ చొక్కా చినిగిపోయింది. బీఆర్ఎస్ నాయకులు బుజ్జగించాలని ప్రయత్నిస్తే మీరెలా వెళ్తారంటూ వారు నిలదీశారు. ఈ విషయాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి దశమంతరెడ్డి ఫోన్ చేసి చెప్పారు. అక్కడే ఉన్న రమేశ్‌తో కిషన్‌రెడ్డి ఫోన్‌లో మాట్లాడారు. తాను వ్యక్తిగత పనుల నిమిత్తమే ఎర్రబెల్లితో కలిసి హైదరాబాద్ వెళ్తున్నానని, ఇచ్చిన మాట ప్రకారం బీజేపీలో చేరేందుకు సిద్ధంగానే ఉన్నానని రమేశ్ చెప్పారు. కిషన్‌రెడ్డి సూచన మేరకు బీజేపీ నేతలు అక్కడి నుంచి వెళ్లిపోయారు.ఉద్రికత్త మధ్య రమేశ్‌తోపాటు బీఆర్ఎస్ నేతలు హైదరాబాద్‌లోని కేసీఆర్ నివాసానికి చేరుకున్నారు.

బీఆర్ఎస్ నుంచి పోటీకి ఆరూరి నో?

వరంగల్ పార్లమెంట్ స్థానానికి సంబంధించిన అభ్యర్థిత్వంపై చర్చించేందుకు పార్టీ నాయకులతో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమావేశమ్యారు. ఈ సందర్భంగా ఆరూరి రమేశ్ పేరును ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్వయంగా ప్రతిపాదించగా.. మిగతా నేతలు మొగ్గు చూపారు. కానీ, ఎంపీ అభ్యర్థిగా తాను పోటీ చేసేది లేదని ఆరూరి స్పష్టం చేసినట్టు సమాచారం. ఇంత జరిగిన తర్వాత ఎంపీగా పోటీ చేయనని, అదే సమయంలో పార్టీ కూడా మారనని, పార్టీ ఎవరిని అభ్యర్థిగా ప్రకటించినా కలిసి పని చేస్తానని ఆరూరి అధినేతకు చెప్పినట్టు తెలిసింది. దీంతో కేటీఆర్ కలుగజేసుకుని రమేశ్‌ను ఒప్పించేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. "అధికారంలో లేమని.. హైరానా పడకండి.. తెలంగాణలో బీఆర్ఎస్‌దే భవిష్యత్తు అనే విషయాన్ని తెలుసుకోండి. అనవసర నిర్ణయాలతో రాజకీయ భవిష్యత్తు పాడు చేసుకోవద్దు" అని రమేశ్‌ను ఉద్దేశించి కేసీఆర్ వ్యాఖ్యానించినట్లు తెలిసింది. చివరకు అనూహ్యంగా వరంగల్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా కడియం కావ్యను కేసీఆర్ ప్రకటించారు.

నన్నెవరూ కిడ్నాప్ చేయలేదు: ఆరూరి

"నన్నెవరూ అడ్డుకోలేదు.. బీఆర్ఎస్ నేతలు కిడ్నాప్ చేయలేదు.. వరంగల్ నేతలతో అధినేత కేసీఆర్ నిర్వహిస్తున్న సమావేశంలో పాల్గొనేందుకే హైదరాబాద్ వచ్చా" అని ఆరూరి రమేశ్ పేర్కొన్నారు. తాను బీఆర్ఎస్‌లోనే ఉన్నానని స్పష్టం చేశారు. తమ పార్టీ నేతలే నన్ను తీసుకుని వచ్చారని వెల్లడించారు. అమిత్‌షా సహా బీజేపీ నేతలెవరినీ తాను కలవలేదని పేర్కొన్నారు.



కాసాని జ్ఞానేశ్వర్



కడియం కావ్య



బాజిరెడ్డి గోవర్ధన్



గాలి అనిల్‌కుమార్

చేవెళ్ల నుంచి కాసాని, వరంగల్ నుంచి కావ్య

- నిజామాబాద్‌లో బాజిరెడ్డి, జహీరాబాద్‌లో అనిల్

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): నాలుగు పార్లమెంట్ స్థానాల్లో బీఆర్ఎస్ తరపున పోటీ చేసే అభ్యర్థుల పేర్లను పార్టీ అధినేత కేసీఆర్ బుధవారం ప్రకటించారు. పార్టీ ముఖ్య నేతలతో చర్చల అనంతరం వరంగల్ పార్లమెంట్ స్థానం నుంచి కడియం కావ్య పోటీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. అదే విధంగా చేవెళ్ల నుంచి కాసాని జ్ఞానేశ్వర్, జహీరాబాద్ నుంచి గాలి అనిల్‌కుమార్, నిజామాబాద్ నుంచి బాజిరెడ్డి గోవర్ధన్ పేర్లను ప్రకటించారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో 50శాతానికి పైగా బీసీలే ఉండడం, గతంలో ఆర్మూర్, బాన్సువాడ ఎమ్మెల్యేగా పని చేసి ఉండడం, జిల్లాలో అందరికీ తెలిసిన వ్యక్తిగా పేరుండడంతో బాజిరెడ్డి గోవర్ధన్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశారు. మరోవైపు, జహీరాబాద్ సిటింగ్ ఎంపీ బీబీ పాటిల్ బీజేపీలో చేరడంతో ఆ స్థానానికి పఠాన్‌చెరువుకు చెందిన సీనియర్ నేత అనిల్ కుమార్‌ను ఎంపిక చేశారు. పార్టీలో చాలా కాలంగా పని చేస్తుండడం, బీసీ అభ్యర్థి కావడం కలిసొస్తుందన్న అంచనాతో ఆయన ఎంపిక జరిగింది. తాజా ప్రకటనతో మొత్తం తొమ్మిది పార్లమెంటు స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను ఖరారు చేసినట్లయింది.

కష్టకాలంలో కాంగ్రెస్ ఉనికిని కాపాడాం

పదేళ్లుగా కేసీఆర్ ఆధిపత్యాన్ని ఎదుర్కొన్నాం.. మెదక్ లోక్‌సభ టికెట్ నాకు ఇవ్వండి

- నేనూ నా భర్త జగ్గారెడ్డి గెలిపించుకొస్తాం
- దీపాదాస్ మున్షీని కోరిన నిర్మలా జగ్గారెడ్డి

హైదరాబాద్, మార్చి 13(ఆంధ్రజ్యోతి): "గడిచిన పదేళ్లుగా కేసీఆర్ ఆధిపత్యాన్ని ఎదుర్కొంటూ మెదక్ లోక్‌సభ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని కాపాడుకొచ్చాం. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికలు వస్తే.. పోటీ చేసి ఉనికిని చాటాం. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మెదక్ టికెట్‌ను నాకు ఇస్తే.. గెలిపించి ఇస్తామ"ని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తూర్పు జగ్గారెడ్డి సతీమణి, సంగారెడ్డి డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీని కోరారు. మెదక్ లోక్‌సభ స్థానంలో గత 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ గెలవలేదని, బీసీ మహిళ అయిన తనకు టికెట్ ఇస్తే విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే లోక్‌సభ ఎన్నికలకు అభ్యర్థుల ఎంపికకు సంబంధించి 13 నియోజకవర్గాలకు చెందిన డీసీసీల అధ్యక్షులు, పార్టీ ఎమ్మెల్యేలు, గతంలో పోటీ చేసిన అభ్యర్థులతో బుధవారం గాంధీ భవన్‌లో దీపాదాస్ మున్షీ సమావేశాలు నిర్వహించారు. ఈ క్రమంలో నిర్మలా జగ్గారెడ్డితో సమావేశమైనప్పుడు ఆమె స్థానికంగా తాను, తన భర్త జగ్గారెడ్డి కాంగ్రెస్ పార్టీని ఎలా కాపాడుకుంటూ వచ్చిందీ వివరించారు. జిల్లాలో గత పదేళ్లుగా కేసీఆర్ కుటుంబ ఆధిపత్యాన్ని ఎదుర్కొంటూ వస్తున్నామని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్‌కు చెందిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులను బీఆర్ఎస్‌లో చేర్చుకుందని గుర్తుచేశారు. కాంగ్రెస్ కష్టకాలంలో ఉన్నప్పుడు మెదక్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికలు వస్తే.. పార్టీ ఉనికిని చాటేందుకు తాను పోటీ చేశానన్నారు. మెదక్‌లో కాంగ్రెస్‌కు ఉన్న ప్రజాప్రతినిధుల కంటే అదనంగా 9 ఓట్లు వచ్చాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది కాబట్టి ఇప్పుడు మెదక్ సీటు కోసం చాలామంది వస్తున్నారని, కష్టకాలంలో పార్టీని కాపాడుకుంటూ వచ్చిన తమకు టికెట్ కేటాయించాలని కోరారు. బాగారెడ్డి తర్వాత గడిచిన 30 ఏళ్లలో మెదక్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి ఎవరూ గెలవలేదని, తనకు మెదక్ టికెట్ కేటాయిస్తే తాను, తన భర్త జగ్గారెడ్డి కలిసి గెలిపించుకుని వస్తామన్నారు. నిర్మలా



జగ్గారెడ్డి మాట్లాడుతూ తన అభ్యర్థనపై అధిష్ఠానం సానుకూలంగా స్పందిస్తుందని భావిస్తున్నానని చెప్పారు. జగ్గారెడ్డి సైతం దీపాదాస్ మున్షీ, ఏఐసీసీ ఇన్‌చార్జి కార్యదర్శులను కలిసి తన భార్యకు మెదక్ టికెట్ ఇవ్వాలని కోరారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు జిల్లాలో ఎలా కాపాడుకుంటూ వచ్చిందీ, సంగారెడ్డిలో రాహుల్ సభను, భారత్ జోడో యాత్రను విజయవంతంగా నిర్వహించిన తీరును వివరించారు.

రాష్ట్ర ప్రభుత్వాన్ని పడగొట్టే ఉద్దేశం

బీజేపీకి లేదు

- పడగొట్టుకుంటే మీరే బాధ్యులు:లక్ష్మణ్

హైదరాబాద్, ముషీరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): తాము రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలని కోరుకోవడం లేదని బీజేపీ ఎంపీ కె. లక్ష్మణ్ తెలిపారు. 8 మంది ఎమ్మెల్యేలతో బీజేపీ ప్రభుత్వాన్ని ఎలా ఏర్పాటు చేస్తుందంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బుధవారం ఓ ప్రకటనలో అలాగే ముషీరాబాద్‌లోని కషిష్ హాల్‌లో జరిగిన మోదీ పౌష్టికాహార కిట్ల పంపిణీ కార్యక్రమంలో స్పందించారు. లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కారు ఏర్పాటుకు మార్గం సుగమం అవుతుందని అన్నారు. "కాంగ్రెస్ నేతలు.. వారంతట వారే తగవు పడి ప్రభుత్వాన్ని పడగొట్టుకుంటే బాధ్యత వారిదే" అని వ్యాఖ్యానించారు. చచ్చిన పామైపోయిన.. బతికి బట్టగట్టే పరిస్థితే లేని బీఆర్ఎస్ పార్టీని బతికించే అగత్యం బీజేపీకి లేదన్నారు. బీఆర్ఎస్‌తో కలిసి బీజేపీ కుట్ర పన్నుతోందంటూ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఈమేరకు స్పందించారు. మా ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే కాపాడతారని సీఎంయే పేర్కొంటూ ప్రభుత్వం పడిపోతుందని ఎందుకు భావిస్తున్నారన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఒకటయ్యాయని వారి మాటల్లోనే అర్థమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల, ఆ పార్టీ విధానాల పట్ల రేవంత్‌రెడ్డికి విశ్వాసం ఉంటే.. ప్రధాని అభ్యర్థిగా రాహుల్ గాంధీని ప్రకటించాలని సవాల్ విసిరారు.

స్వార్థం కోసమే విమోచన దినం:తమ్మినేని

హైదరాబాద్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): సెప్టెంబరు 17న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలని కేంద్ర హోంశాఖ నోటిఫికేషన్ జారీ చేయడాన్ని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తోందని పార్టీ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. ఇది చరిత్రను వక్రీకరించడమే అని బుధవారం పేర్కొన్నారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసమే ఆ నోటిఫికేషన్ విడుదల చేశారని, తక్షణమే దానిని ఉపసంహరించుకోవాలని తమ్మినేని డిమాండ్ చేశారు.

అరుణకు సై.. జితేందర్‌కు నై!

(మొదటిపేజీ తరువాయి)

అసెంబ్లీ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ సీటు కేటాయించగా అక్కడ ఆయన ఓటమి పాలయ్యారు. పైగా డీకే అరుణకు టికెట్ ఇస్తేనే గెలుపు అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని బీజేపీ పెద్దలు భావించినట్లు సమాచారం. ఆదిలాబాద్ నుంచి సిటింగ్ ఎంపీ సోయం బాపురావును కాదని మూడు రోజుల పార్టీలో చేరిన గోడెం నగేశ్‌కు టికెట్ ఇవ్వడం చర్చనీయాంశమైంది. 2014లో నగేశ్ బీఆర్ఎస్ తరఫున ఆదిలాబాద్ నుంచి ఎంపీగా గెలిచారు. 2019లో బీజేపీ అభ్యర్థి సోయం బాపురావు చేతిలో ఓటమిపాలయ్యారు. కాగా ఆదిలాబాద్ పరిధిలోని పార్టీ ఎమ్మెల్యేల్లో ఒకరిద్దరు సోయం అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించారని, ఇదే ప్రభావం చూపించదనే చర్చ నడుస్తోంది. ఇదివరకే మొదటి జాబితాలో తెలంగాణ నుంచి తొమ్మిది స్థానాలకు అభ్యర్థులను ప్రకటించడంతో మొత్తం 17 స్థానాలకు గాను 15 స్థానాల్లో అభ్యర్థులను అభ్యర్థులను ప్రకటించినట్లయింది. వీరిలో ఇద్దరు మహిళా అభ్యర్థులు మాధవీలత (హైదరాబాద్), డీకే అరుణ (మహబూబ్‌నగర్) ఉన్నారు.

పెండింగ్‌లో ఖమ్మం, వరంగల్ స్థానాలు

తెలంగాణ నుంచి బీజేపీ ప్రకటించాల్సిన స్థానాలు ఇక రెండే రెండు ఉన్నాయి. ఖమ్మం, వరంగల్! మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు కుమారుడు మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు ఇటీవలే బీజేపీలో చేరారు. ఖమ్మం లోక్‌సభ నుంచి వెంకట్రావ్ బరిలో ఉంటారని ప్రచారం జరిగింది. రెండో జాబితాలో ఆయన పేరును ప్రకటిస్తారనీ పార్టీ వర్గాలు చెప్పాయి. చివరి నిమిషంలో ఆయన పేరును జాబితాలో చేర్చలేదు. బీఆర్ఎస్ నుంచి ఖమ్మం జిల్లాకు చెందిన ఓ కీలక నేత బీజేపీలో చేరనున్నారని జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఖమ్మం స్థానాన్ని పెండింగ్‌లో పెట్టడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇక వరంగల్ నుంచి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్‌ను రంగంలోకి దింపాలని బీజేపీ చూసింది. ఆయనతో చర్చలు కూడా జరి





పింది. రమేశ్ బుధవారం పార్టీలో చేరతారని ప్రచారం జరిగింది. చివరి నిమిషంలో తాను బీఆర్ఎస్‌లోనే ఉంటానని ఆయన ప్రకటించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో ఆరూరి సమావేశమయ్యారు. వీటన్నింటి నేపథ్యంలో వరంగల్ నుంచి మాజీ ఐపీఎస్ కృష్ణ ప్రసాద్ అభ్యరిత్వాన్ని దాదాపుగా ఖరారు చేసినట్లు బీజేపీ వర్గాలు తెలిపాయి.

రెండో జాబితాలో గడ్కరీ, గోయల్, అనురాగ్ ఠాకూర్‌కు

ఓవరాల్‌గా రెండో జాబితాలో నితిన్ గడ్కరీ (నాగపూర్), ప్రహ్లాద్ జోషి (ధార్వాడ్), పీయూష్ గోయల్ (ముంబై నార్త్), అనురాగ్ ఠాకూర్ (హమీర్‌పూర్) తోపాటు మాజీ ముఖ్యమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్(కర్నాల్), త్రివేంద్రసింగ్ రావత్ (హరిద్వార్), బసవరాజ్ బొమ్మై (హవేరీ)కి చోటు దక్కింది. కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి యాడ్యూరప్ప తనయుడు రాఘవేంద్ర.. షిమోగ లోక్ సభ స్థానం నుంచి బరిలో నిలవనున్నారు. దేశంలో మొత్తం 543 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. తొలి జాబితాలో 195 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించడంతో మొత్తంగా 267 స్థానాలకు బీజేపీ అభ్యర్థులను ప్రకటించినట్లయింది. ఎన్డీఏ కూటమిలో భాగంగా కొన్ని రాష్ట్రాల్లో అవగాహనతో ముందుకెళ్లాలని బీజేపీ భావిస్తోంది. అందులో భాగంగానే మరి కొన్ని రాష్ట్రాల్లో సీట్ల సర్దుబాటుపై చర్చలు జరుగుతున్నాయి. పొత్తులు, పోటీ చేసే సీట్ల విషయంలో పూర్తి అవగాహనకు వచ్చాక మిగిలిన లోక్‌సభ స్థానాలకు కూడా అభ్యర్థులను ప్రకటించాలని బీజేపీ భావిస్తున్నట్టు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి.

16న నాగర్‌కర్నూల్‌కు మోదీ

భారీ బహిరంగ సభకు బీజేపీ ఏర్పాట్లు

నాగర్‌కర్నూల్, మార్చి 13 (ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాగర్‌కర్నూల్ పర్యటన ఖరారయింది. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని శనివారం(16న) నాగర్‌కర్నూల్‌కు వస్తున్నారు. దాంతో వెలమ సంఘం కల్యాణ మండపం పక్కన భారీ బహిరంగ సభ నిర్వహణకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకు సంబంధించి భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ప్రముఖ బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం సన్నాహక సమావేశం జరిగింది. మోదీ తొలిసారి నాగర్‌కర్నూల్‌కు వస్తున్నందున భారీ ఎత్తున జనసమీకరణ చేయాలని బీజేపీ నాయకులు నిర్ణయించారు. అందుకోసం సభకు ఉమ్మడి జిల్లా, బీజేపీ పట్టు ఉన్న ప్రాంతాల నుంచే కాకుండా మిగతా నియోజకవర్గాల నుంచి కూడా జనాన్ని తరలింగే ప్రయత్నాలు చేస్తున్నారు.

విమోచన గెజిట్‌పై బీజేపీ హర్షం

సెప్టెంబరు 17ను హైదరాబాద్ విమోచన దినంగా గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం పట్ల బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాలకు కిషన్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ స్వాతంత్ర్యం కోసం సర్వస్వాన్ని త్యాగం చేసిన మహనీయులందరికీ సరైన గౌరవం దక్కిందన్నారు. అభినవ సర్దార్ వల్లభాయ్ పటేల్ అయిన అమిత్ షా నేతృత్వంలో సెప్టెంబరు 17న విమోచన దినోత్సవంగా నిర్వహించాలని నోటిఫికేషన్ జారీ కావడం చారిత్రాత్మకమన్నారు.



రేషన్ బియ్యం లారీ స్వాధీనం

సంగెం, మార్చి 13: సంగెం మండలం పల్లారుగూడలో బుధవారం రేషన్ బియ్యం లోడ్ లారీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గ్రామంలోని మహాలక్ష్మి రైస్‌మిల్లు యజమాని కలకొండ యాకాంబరం అక్రమాలకు పాల్పడ్డట్టు సివిల్ సప్లయీస్ అధికారులు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు పర్వతగిరి సీఐ శ్రీనివాస్, సంగెం ఎస్ఐ నరేష్ తెలిపారు. అక్రమంగా తరలించడానికి సిద్ధంగా ఉన్న బియ్యం లోడ్ లారీని స్వాధీనం చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు వివరించారు. లారీలోని బియ్యం శాంపిల్స్ తీసి పరీక్షలు నిర్వహించగా రేషన్ బియ్యంగా నిర్ధారణకు వచ్చినట్లు చెప్పారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలను సంగెం పోలీసు స్టేషన్‌లో విలేకరులకు వివరించారు.



స్వాధీనం చేసుకున్న బియ్యం లారీతో పోలీసులు

గంగదేవిపల్లిని సందర్శించిన మహారాష్ట్ర బృందం



గంగదేవిపల్లిలో మహారాష్ట్ర మేనేజర్ల బృందం

గీసుగొండ, మార్చి 13 : మండలంలోని జాతీయ ఆదర్శ గ్రామం గంగదేవిపల్లిని మహారాష్ట్రలోని స్వదేశీ ఫౌండేషన్ మేనేజర్స్, కోఆర్డినేటర్స్ 14 మంది బుధవారం సందర్శించారు. ఈ బృందం గత ఐదు రోజులుగా కాజీపేటలోని బాలవికాస పీపుల్స్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్‌లో గ్రామీణ ప్రజల స్థితిగతులు, అభివృద్ధిపై శిక్షణ పొందుతున్నారు. ఈ క్రమంలో ఫీల్డ్ విజిట్‌గా ఆదర్శ గ్రామమైన గంగదేవిపల్లిని సందర్శించినట్లు బాలవికాస ప్రోగ్రాం కోఆర్డినేటర్ సింగారెడ్డి సునితారెడ్డి తెలిపారు. కాగా, బృందానికి గ్రామాభివృద్ధిలో ప్రజల స్వచ్ఛంద భాగస్వామ్యం, అభివృద్ధి కమిటీల పనితీరు, సాధించిన జాతీయ, అంతర్జాతీయ అవార్డుల గురించి జిల్లా ట్రెయినింగ్ మేనేజర్ కూసం రాజమౌళి వివరించారు. కోఆర్డినేటర్ కొట్టె రమాదేవి, గ్రామస్థులు పాల్గొన్నారు.

పొదుపుతోనే కుటుంబాల ఆర్థికాభివృద్ధి



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి

సంగెం, మార్చి 13 : గ్రామాల్లో పొదుపు సంఘాల ద్వారా కుటుంబ ఆర్థికాభివృద్ధి సాధ్యం అవుతుందని జడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి అన్నారు. సంగెం మండలం గవిచర్ల గ్రామంలోని శ్రీరామలింగేశ్వర పురుషుల పొదుపు సంఘం 27వ వార్షికోత్సవ మహాసభ బుధవారం ఘనంగా జరిగింది. సంఘం అధ్యక్షుడు గుండబోయిన ఎల్లగౌడ్ అధ్యక్షత వహించగా సుదర్శన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మట్లాడారు. సమష్టిగా పరస్పరం సహాయ సహకారాలు అందించుకోవడం వల్ల కుటుంబాల సభ్యులు పొదుపును అలవర్చుకోవాలని సూచించారు. ప్రతి సభ్యుడు పొదుపును ప్రతి నెల చేసుకోవడం వల్ల రుణాలను మూడింతలుగా పొందే అవకాశం ఉన్నట్లు చెప్పారు. సంఘం అధ్యక్షుడు ఎల్లగౌడ్ మాట్లాడుతూ సంఘంలో 785 మంది సభ్యులు ప్రతి నెల పొదుపు డబ్బులు చెల్లిస్తుండడం వల్ల రూ.3.50 కోట్లు ఉన్నాయని తెలిపారు. సభ్యుల కుటుంబ అవసరాల మేరకు రుణాలను అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గూడ సంపత్‌రెడ్డి, పలు గ్రామాల పొదుపు సంఘాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ల ఏర్పాటు హర్షణీయం



వరంగల్ చౌరస్తాలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న మున్నూరు కాపు సంఘం సభ్యులు



శివనగర్‌లో హర్షం వ్యక్తం చేస్తున్న పోపా రాష్ట్ర అధ్యక్షుడు శామంతుల శ్రీనివాస్, తదితరులు



ఆరెపల్లిలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం

వరంగల్ కల్చరల్, మార్చి 13 : రాష్ట్రంలో మున్నూరు కాపుల కోసం కార్పొరేషన్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడం హర్షనీయమని మున్నూరు కాపు సంఘం నాయకులు అన్నారు. వరంగల్ చౌరస్తాలో బుధవారం సీఎం రేవంత్‌రెడ్డితో పాటు మంత్రి కొండా సురేఖ మురళీధర్‌రావుల చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా టపాసులు కాల్చి వేడుకలు నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు కటకం పెంటయ్య మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కొండా సురేఖ, మురళీధర్‌రావుల ప్రత్యేక చొరవతో రాష్ట్ర క్యాబినెట్‌లో మున్నూరుకాపు కార్పొరేషన్ ప్రకటించడం హర్షనీమన్నారు. గత ప్రభుత్వం మున్నూరు కాపులను చిన్నచూపు చూసిందని అన్నారు. కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం నాయకులు బండి కుమారస్వామి, కత్తెరశాల వేణుగోపాల్, మీసాల ప్రకాష్, సాగర్ల శ్రీనివాస్, పుప్పాల యుగంధర్, కనుకుంట్ల రవికుమార్, కేడల పద్మ, జనార్దన్, మేడిది మధుసూదన్, బండి చక్రపాణి, పిన్నా మల్లేశం, గుళ్లపల్లి రామకృష్ణ, రమేష్‌కుమార్, మధు, వంశీ, సాయి, నరేష్, లక్ష్మణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

● పోచమ్మమైదాన్ : తెలంగాణ ప్రభుత్వం పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షనీయమని పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు అడెపు రవీందర్ అన్నారు. నగరంలోని గోపాలస్వామి గుడి చౌరస్తాలో కొండా లక్ష్మణ్‌బాపూజీ విగ్రహం ఎదుట పద్మశాలి కుల సంఘాల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు, చేనేత వస్త్రాలు ప్రభుత్వం కొనుగోలు చేస్తానని ప్రకటించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ వద్నాల నరేందర్, ప్రధాన కార్యదర్శి గోరంటల రాజు, గౌరవ అధ్యక్షుడు గుండేటి నరేంద్ర కుమార్, బచ్చు ఆనంద్, వైద్యం రాజగోపాల్, మాచబత్తుల కుమారస్వామి, సూర్యనారాయణ పాల్గొన్నారు.

● రాష్ట్ర క్యాబినెట్‌లో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు ఆమోదం తెలుపడం ఎంతో సంతోషదాయకమని ఆవోపా వరంగల్ అధ్యక్షుడు మల్యాల వీరమల్లయ్య అన్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం కొత్తవాడ వాసవి కాలనీలో ఆర్యవైశ్య సంఘం, ఆవోపా, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సంయుక్త ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్ద కాలం నుంచి ఆర్యవైశ్య కార్పొరేషన్ కోసం పోరాటాలు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్రప్రధాన కార్యదర్శి తొనుపునూరి వీరన్న, గుంటూరు వెంకట్‌నారాయణ, బెల్దే వెంకటేశ్వర్లు, త్రిపురాధి సదాశివుడు, పాల మదన్మోహన్, దొడ్డ రమేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

● కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని మూడవ డివిజన్ కార్పొరేటర్ జన్ను షిబారాణిఅనిల్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం బీసీ కార్పొరేషన్ల ఏర్పాటుకు ఆమోదం తెలుపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం మూడవ డివిజన్ ఆరెపల్లిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. వరంగల్ పీఏసీఎస్ మాజీ చైర్మన్ బుద్దె పెద్దన్న ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ జన్ను షిబారాణి అనిల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని కులాలకు సముచిత స్థానం కల్పించిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జన్ను అనిల్‌కుమార్, గాదె రాము, కందకట్ల వివేక్, బిజిలి సంపత్, ఎల్లంశెట్టి వంశీ, కొక్కరకొండ అఖిల్, మహ్మద్ శాబీర్, బొమ్మగాని సతీష్, గౌని కిషోర్, లక్ష్మణ్, ఈశ్వర్ పాల్గొన్నారు.

● ఖిలావరంగల్ : కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కుల సంఘాలతో పాటు పద్మశాలీలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల వరంగల్ శివనగర్‌లో పోపా రాష్ట్ర అధ్యక్షుడు శామంతుల శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం 34వ డివిజన్ శివనగర్‌లోని పోపా కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి అధికారం చేపట్టిన 100 రోజుల్లో 6 గ్యారెంటీలలో భాగంగా 5 నెరవేర్చారన్నారు. వెనకబడిన కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం సంతోషదాయకమన్నారు. కార్యక్రమంలో పోపా రాష్ట్ర నాయకులు మాటేటి అశోక్, గోసికొండ సుధాకర్, గుండు కామేశ్వర్, పాము శ్రీనివాస్, మాటేటి సంతోష్, మెరుగు సుభాష్, చెన్నూరి రమేష్, తుమ్మ రమేష్, బైరి శ్యామ్, శ్రీధర్, కిరణ్, దిడ్డి అనిల్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆర్యవైశ్యులకు కార్పొరేషన్న ఏర్పాటు చేయడం పట్ల ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిట్టిమళ్ల శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు.

పశువైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా రమేష్



గీసుగొండ, మార్చి 13 : గీసుగొండ పశువైద్యాధికారి వడ్డేపల్లి రమేష్‌ను పశువైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వెట్స్ హోమ్‌లో బుధవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో కమిటీని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ వి.రాజు, ఉపాధ్యక్షుడిగా డాక్టర్ సోమశేఖర్, జాయింట్ సెక్రటరీగా డాక్టర్ ఝాన్సీ ట్రెజరర్‌గా డాక్టర్ ఎం.రాజేందర్, ఈసీ మెంబర్‌గా డాక్టర్ శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు. సమావేశంలో రాష్ట్ర ప్రతినిధులు డాక్టర్ బీబీ రాజు, డాక్టర్ ఎస్.రామ్మోహన్ పాల్గొన్నారు.

ఏసీపీని కలిసిన డీఎస్‌పీ నేత

కరీమాబాద్, మార్చి 13 : వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్‌ను ధర్మ సమాజ్ పార్టీ(డీఎస్పీ) జిల్లా అధ్యక్షుడు కేడల ప్రసాద్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యాలయంలో ఏసీపీకి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్న పోలీసులకు ప్రజలు సహకరించాలనికోరారు. కార్యక్రమంలో నాయకులు పోలెపాక ఏలియా, కలకోట్ల సంజీవ, జవహర్‌లాల్‌నెహ్రూ నాయక్, రౌతు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవానికి విరాళం



బొడ్రాయి కమిటీ సభ్యులకు విరాళం అందజేస్తున్న యుగేందర్

కరీమాబాద్, మార్చి 13 : వరంగల్ ఉర్సు ప్రాంతంలోని నానామియ తోటలో ఈ నెల 30వ తేదీ నుంచి నిర్వహించనున్న బొడ్రాయి(గ్రామదేవత) ప్రతిష్ఠాపన మహోత్సవానికి గడ్డం ఎల్లాగౌడ్ సేవా సంస్థ చైర్మన్, కాంగ్రెస్ నాయకుడు గడ్డం యుగేందర్ గౌడ్ విరాళంగా రూ.11వేలు కమిటీ సభ్యులకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామదేవత ప్రతిష్ఠాపనకు తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ వేడుకలను విజయవంతం చేసేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

▸▸ వరంగల్ ట్రాఫిక్ సీఐ శ్రీధర్



ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్న సీఐ శ్రీధర్

మట్టెవాడ, మార్చి 13 : ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రతా నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, ఎక్కడపడితే అక్కడ ఆటోలను ఆపవద్దని వరంగల్ ట్రాఫిక్ సీఐ శ్రీధర్ అన్నారు. బుధవారం సాయంత్రం వరంగల్ స్టేషన్ రోడ్డులో ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీధర్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ విధిగా వాహనాలకు సంబంధించిన ఇన్సూరెన్స్, ఆర్‌సీ, పొల్యూషన్ సర్టిఫికెట్, లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. ఆటో డ్రైవింగ్ చేసేటప్పుడు ఓవర్ స్పీడ్‌గా వెళ్లవద్దని, సిగ్నల్స్ వద్ద ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, నిర్దేశిత ప్రాంతంలోనే ఆటోలను పార్కింగ్ చేయాలన్నారు. మద్యం సేవించి ఆటోలు నడిపితే వాహనాన్ని సీజ్ చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఐలు పూర్ణచందర్‌రెడ్డి, భానుప్రకాష్, శ్రావణ్, ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు భిక్షపతి, ఆర్.రాజు, ఎం.శ్రీధర్‌రెడ్డి, రమేష్, ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

గంగమ్మ తల్లి దేవాలయ దర్వాజ ప్రతిష్ఠ



గంగమ్మ తల్లి ఆలయానికి దర్వాజను ఎత్తిన నిర్మాణ కమిటీ ప్రతినిధులు

సంగెం, మార్చి 13 : 43వ డివిజన్ బెస్తం చెరువు కట్టపై నిర్మిస్తున్న గంగమ్మ తల్లి దేవాలయానికి బుధవారం ఆలయ ద్వార బంధనం(దర్వాజ) ఎత్తే కార్యక్రమం చేపట్టారు. రంగశాయిపేట గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఆలయానికి బ్రహ్మశ్రీ బాస్కరచారి దర్వాజ ప్రతిష్ఠ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా బైరి నరసింహరాములు కుటుంబ సభ్యులు ఆలయ నిర్మాణానికి రూ.50,116 నగదును ఆలయ నిర్మాణ కమిటీకి అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కేడల పద్మ జనార్దన్, గంగపుత్ర సంఘం నగర అధ్యక్షుడు తత్తరి లక్ష్మణ్, రంగశాయిపేట రామాలయ చైర్మన్ వల్లపదాసు కృష్ణ, బీజేపీ నాయకులు కొల్లూరి యోగానంద్, గంగపుత్ర కుల పెద్దలు బైరి రామేశ్వర్, ఎలుగు వెంకటేశ్వర్లు, సాంబేశం, శ్రీనివాస్, ఉపేందర్,నరసింహారావు, గురుమూర్తి, మహేందర్, చందర్‌రావు, వెంకటస్వామి, సురేందర్, కుమారస్వామి, శ్రీనివాస్, నరసయ్య, వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, సాంబమూర్తి, మురళి, శ్రీనివాస్, సారంగం, సంతోష్, అరవింద్, రాజేష్ పాల్గొన్నారు.

ఎన్నికల సంఘం నియమావళి పాటించాలి



మీడియా శిక్షణ శిబిరంలో పాల్గొన్న అధికారులు

వరంగల్ చౌరస్తా, మార్చి 13 : జిల్లా ఎన్నికల అధికారి పి.ప్రావీణ్య ఆదేశాల మేరకు వరంగల్ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ఎన్నికల సంఘం నియమావళికి లోబడి మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ(ఎంసీసీ, ఎంసీఎంసీ), సోషల్ మీడియా తదితర అంశాలపై శిక్షణ శిబిరం నిర్వహించారు. బుధవారం వరంగల్ ఎంజీఎం సెంటర్‌లోని ఐఎంఏ హాల్‌లో త్వరలో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో ఎంసీసీ, ఎంసీఎంసీ, పెయిడ్ న్యూస్, సోషల్ మీడియా అంశాలపై మాస్టర్ ట్రెయినర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మీడియా ప్రతినిధులకు వివరించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో కలెక్టర్ చైర్ పర్సన్‌గా మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎంసీఎంసీ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచురణ, ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం జరుగుతుందని తెలిపారు. సోషల్ మీడియాలో అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రకటనలకు ప్రీ సర్టిఫికేషన్ అయిన తదుపరి మాత్రమే ప్రచురణ పోస్టు ప్రసారం చేయాలని అన్నారు. కేబుల్ ఛానల్స్‌లో, సోషల్ మీడియాల్లో ప్రసారమయ్యే, పోస్టు చేయబడే అన్ని వార్తలు కంట్రోల్ రూంలో పర్యవేక్షిస్తుందన్నారు. సోషల్ మీడియాగా పిలువబడే ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రాం, యూట్యూబ్‌ల ద్వారా ప్రసారమయ్యే వార్తలను సోషల్ మీడియా పర్యవేక్షణ బృందం నిత్యం పరిశీలిస్తూ ఎంసీఎంసీ నిబంధనలు అతిక్రమించినచో సంబంధిత వ్యక్తులు మీడియాపై ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సమావేశంలో జిల్లా మీడియా నోడల్ అధికారి అయుబ్ అలీ, జిల్లా ఎంసీఎంసీ నోడల్ అధికారి బాలకృష్ణ, పీల్డ్ పబ్లిసిటీ అధికారి శ్రీధర్, మెండు రవీందర్, సోషల్ మీడియా సభ్యులు విష్ణువర్ధన్, మాస్టర్ ట్రెయినర్ క్రిష్ణారెడ్డి, శ్రీనివాస్, వరంగల్‌కు చెందిన ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

పొలిటికల్.. హైడ్రామా...!

(3వ పేజీ తరువాయి)

కాలేదని, అరూరి కోసమే ఈ స్థానాన్ని పెండింగ్ పెట్టిందన్న చర్చ జరుగుతోంది. ఇక అరూరి పోటీకి నో చెప్పడంతో అదినేత కడియం కావ్యను అభ్యర్థిగా ఖరారు చేశారన్న చర్చ జరుగుతోంది.

బీజేపీ ఎదురుచూసేది ఆరూరి కోసమేనా?

రెండో జాబితాను ప్రకటించిన బీజేపీ రాష్ట్రంలో ఆరు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఖమ్మం, వరంగల్ స్థానాలను పెండింగ్‌లో పెట్టింది. అయితే వరంగల్ స్థానాన్ని అరూరి రమేష్ కోసమే పెండింగ్‌లో పెట్టిందనే ప్రచారం జరుగుతోంది. ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ సొంత జిల్లా కావడంతో వరంగల్ స్థానాన్ని పక్కాగా గెలిపించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, అందుకే బీఆర్ఎస్ నుంచి పోటీ చేయాలని ఆఫరు ఇచ్చినా అరూరి తిరస్కరించారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

కురుమలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న మరుపల్ల రవి

కరీమాబాద్, మార్చి 13: కురుమ కులస్థులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మరుపల్ల రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరంగల్ ఉర్సు కురుమ సేవ భవనంలో బుధవారం కురుమ కులస్థుల సమావే శంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వివిధ కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కానీ, ప్రకటించిన కార్పొరేషన్లలో కురుమ, యాదవు లను కలిపి కార్పొరేషన్ చేయడం సరికాదని అన్నారు. కురుమ, యాదవ కులాలకు ఆచారాలు వేర్వేరుగా ఉంటాయన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా కురుమలను చిన్నచూపు చూస్తున్నాయని, ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కురుమ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయుటకు చట్టసభలో ఉన్న కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యలు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని మరుపల్ల రవి కోరారు. సమావేశంలో కురుమ సంఘం రాష్ట్ర నాయకులు కోరె చంద్రమౌళి, దండు దయాసాగర్, ఏర కోటేశ్వర్, కోరె కృష్ణ, కంకల సదానందం, మండల నరసింహరాములు, రాజేశం, శ్రీను, దయాకర్, కుమారస్వామి, భరత్, శ్రీనివాస్, ఈశ్వర్‌ప్రసాద్, సాంబమూర్తి, రాజు, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మొల్లమాంబ జయంతి

కరీమాబాద్, మార్చి 13: తొలి తెలుగు మహిళా కవయిత్రి శ్రీ మొల్లమాంబ(కుమ్మరి మొల్ల) 583వ జయంతి వేడుకలను బుధవారం రంగశాయిపేటలోని శ్రీశాలివాహన కుమ్మర డెవలప్‌మెంట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రంగశాయిపేట కుమ్మరి సంఘం భవనంలో మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శాలివాహన సంఘం అధ్యక్షుడు ఆవునూరి రవి, ప్రధాన కార్యదర్శి కందికొండ మోహన్, సభ్యులు రాజేష్, రమేష్, మల్లేశం, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్వీట్ షాపు దగ్ధం

▸▸ సుమారు రూ.40లక్షల ఆస్తి నష్టం



దగ్ధమవుతున్న స్వీట్ షాపు, మంటలు ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

పోచమ్మమైదాన్, మార్చి 13: వరంగల్ కొత్తవాడ వాసవి కాలనీ సమీపంలోని స్వాగత్ స్వీట్ షాపు ఆవరణలో ఏర్పాటు చేసిన పావు బాజీ తాయారీ కేంద్రంలో బుధవారం ప్రమాదవశాత్తు మంటలు ఎగిసాయి. దీంతో ఒక్కసారిగా అగ్ని ప్రమాదం సంభవించి షాపుకు మంటలు అంటుకున్నాయి. స్వీట్ షాపు ఫర్నిచర్‌తో సహా పూర్తిగా దగ్ధమైంది. స్థానికులు సమాచారం అందించడంతో ఫైర్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆర్పివేశారు. కాగా, స్వీట్ షాపు యజమాని సుభాష్ గోయల్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదం వల్ల సుమారు రూ.40 లక్షలకు పైగా ఆస్తి నష్టం వాటిల్లినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. అగ్ని ప్రమాదం జరిగిన స్వీట్ షాపుకు ఆనుకొని పాఠశాలలు, బ్యాంకులు, నివాస గృహాలు ఉండటంతో స్థానికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. ఫైర్ సిబ్బంది సరైన సమయంలో చేరుకొని మంటలు ఆర్పటంతో పెను ప్రమాదం తప్పిందని, పాఠశాలలో అనేక మంది చిన్నపిల్లలు ఉన్నారని తెలిపారు.

ముగిసిన ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు

కరీమాబాద్, మార్చి 13 : ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ముగిశాయి. చివరి రోజు పరీక్షలకు వరంగల్ జిల్లాలో 94.5 శాతం, హనుమకొండ జిల్లాలో 96.3 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. వరంగల్‌లో 6,726 మంది విద్యార్థులకు గాను 6,358 మంది హాజరు కాగా, హనుమకొండ జిల్లాలో 20,811 మంది విద్యార్థులకు గాను 20,035 మంది హాజరయ్యారు. పరీక్షలు పూర్తి కావడంతో విద్యార్థులు ఇంటిముఖం పట్టారు. హాస్టళ్లు సగం ఖాళీ అయ్యాయి. తల్లిదండ్రులు పిల్లలను ఇంటికి తీసుకెళ్లారు. పరీక్షలు ముగియడంతో బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కిటకిటలాడాయి. పరీక్షలు ప్రశాంతంగా ముగియడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ రెండు జిల్లాల డీఐఈవోలు మాధవరావు, గోపాల్ ధన్యవాదాలు తెలిపారు.

కేసీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ జిల్లా నేతలు



కేసీఆర్‌తో బీఆర్ఎస్ జిల్లా నాయకులు

పోచమ్మమైదాన్, మార్చి 13: వరంగల్ జిల్లాకు చెందిన పలువురు బీఆర్ఎస్ నేతలు బుధవారం హైదరాబాద్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిశారు. వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ముఖ్య నాయకుల సమావేశంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్‌తో కలిసి రైతు సమన్వయ సమితి వరంగల్ జిల్లా మాజీ కోఆర్డినేటర్ ఎల్లావుల లలిత యాదవ్, కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్ వీర భిక్షపతిలు కేసీఆర్‌ను కలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థిగా ఎవరికి టికెట్ ఇచ్చినా పార్టీ నిర్ణయానికి కట్టుబడి పని చేస్తామని, కచ్చితంగా బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

గ్రామాల్లో డ్రెయినేజీ పనులు ప్రారంభం



విశ్వనాథపురంలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ

గీసుగొండ, మార్చి 13 : మండలంలోని విశ్వనాథపురంలో ఐటీడీఏ నిధులు రూ.20 లక్షలతో నిర్మించే డ్రెయినేజీ పనులు, అంగన్ వాడీ భవన నిర్మాణ పనులను ఎంపీపీ భీమగాని సౌజన్య బుధవారం ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో గిరిజన సహాయక ఇంజనీర్ రవి, కార్యదర్శి ప్రశాంత్, నాయకులు చాడా కొమురారెడ్డి, ఆకుల రుద్రప్రసాద్, భద్రనాయక్, కూసం రమేష్, నాగారం స్వామి, జావేదుపాషా, దూలం వెంకటేశ్వర్లు, మూడు నర్సింహ, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

● సంగెం : మండలంలోని కుంటపల్లి గ్రామంలో బుధవారం ఎంపీపీ కందకట్ల కళావతి నరహరి డ్రెయినేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. మండల ప్రజాపరిషత్ నిధులు రూ.3.60 లక్షలతో పనులు చేపట్టినట్లు ఎంపీపీ తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేయడం జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల మాజీ అధ్యక్షుడు నరహరి, కోరుమల్ల, వెంకటయ్య, లింగయ్య, వాజిత్, జగన్నథచారి, రాజమల్లు, స్వామి, దేవేందర్, రాజు, దూడయ్య, సునీల్, మొగిలి, మధు, సాంబరాజు, ఆనంద్, చేరాలు, ప్రకాష్, రమేష్ పాల్గొన్నారు.



ఆంధ్రజ్యోతి WARANGAL RURAL గురువారం 14 మార్చి 2024

వరంగల్ రూరల్

• నర్సంపేట • దుగ్గొండి • చెన్నారావుపేట • ఖానాపురం • నల్లబెల్లి • నెక్కొండ • పర్వతగిరి • వర్ధన్నపేట • రాయపర్తి

బాధితుడికి ఐటీడీఏ ఆర్థిక సాయం



నర్సయ్యకు రూ.25వేల చెక్కు అందిస్తున్న ఐటీడీఏ ఏపీవో

దుగ్గొండి, మార్చి 13 : మండలంలోని గిర్నిబావికి చెందిన రాయపురి నర్సయ్యకు చెందిన ఇల్లు ప్రమాదవశాత్తు ఇటీవల విద్యుదాఘాతంతో కాలిపోయి రూ.10లక్షల ఆస్తినష్టం వాటి ల్లగా ఐటీడీఏ పీవో చిత్రమిశ్రా ఐఏఎస్ ఆదేశాల మేరకు బుధవారం ఏపీవో జె.వసంతరావు ట్రైబల్ రిలీఫ్‌ఫండ్ నుంచి రూ.25వేల చెక్కును తక్షణ సాయం కింద బాధితుడికి అం దించి, మాట్లాడారు. సోషల్ మీడియా ద్వారా వచ్చిన వార్తల ద్వారా తెలుసుకొని పీవో ఆదేశాల మేరకు ఆర్థిక సాయం అందించామన్నారు. భవిష్యత్‌లో బాధితుడికి సంస్థ నుంచి సాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్టాటికల్ ఆఫీసర్ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు పాదపూజ



తల్లిదండ్రులకు పాదపూజ చేస్తున్న విద్యార్థులు

పర్వతగిరి, మార్చి 13 : మండలంలోని రోళ్లకల్లు గ్రామంలోని ఆర్డీఎఫ్ పాఠశాల లో పదో తరగతి విద్యార్థులు తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తమ తల్లిదండ్రుల పాదాలకు పూజచేశారు. తల్లిదండ్రులు విద్యార్థులను ఆశీర్వదించి వారికి పదవ తరగతి హాల్‌టికెట్లను అందించారు. విద్యార్థి తండ్రి బి.నరేందర్ విద్యార్థులకు పరీక్షల ప్యాడ్‌లను ఉచితంగా అందించారు. హెచ్‌ఎం బాషబోయిన రాములు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రధానోపాధ్యాయులు ఇ.రమేష్, జె.బాలరాజు, పదవ తరగతి ఇంచార్జి ఏ.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న రజనీభారతి

నర్సంపేట టౌన్, మార్చి 13 : మహిళలు చట్టాలపై అవగాహన పెంపొందించుకో వాలని మహిళా సమన్వయ సమితి అధ్యక్షురాలు చిలువేరు రజనీభారతి అన్నారు. పట్టణంలోని వినియోగదారుల కార్యాలయంలో అంతరాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళ, వినియోగదారుల సంఘాలు, స్వచ్ఛంద సం స్థల సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆపద సమయంలో 181, 1098, 1930 వంటి టోల్‌ఫ్రీ నెంబర్లకు ఫోన్‌చేసి రక్షణ పొందాలన్నారు. ఆర్థిక స్వావలంబనలో స్త్రీలు బ్యాంక్‌లను మించిపోయారని, వారి పొదుపు విషయంలో నిఇ, అప్పులు చెల్లించడంలో తిరుగు లేదన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతి, మైస వసంత, డాక్టర్ ఠాకూర్ రతన్‌సింగ్, తేరాల యుగందర్ పాల్గొన్నారు.

స్వయం పరిపాలన దినోత్సవం



పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

దుగ్గొండి, మార్చి 13 : మండలంలోని లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. హెచ్‌ఎంగా బొమ్మగాని శ్రీమన్నారాయణ, ఉపాధ్యాయులుగా ముద్దం దివ్య, పాండవుల వరుణ్‌తేజ, మామునూరి అర్జున్, ప్రభాస్, జినుక రిషి, అర్షం హేమలు పాల్గొని తోటి విద్యార్థులకు బోధన చేశారు. పరిశీలకులుగా హెచ్‌ఎం ఓని స్వప్న, ఉపాధ్యాయులు వలుగు రవికిరణ్, వెంకట్‌రాంరెడ్డి, ప్రియాంకలు పాల్గొన్నారు.

గ్యారెంటీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

• ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట, మార్చి 13 : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల పథకం అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వ కట్టుబడి ఉందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. పట్టణంలోని 23వ వార్డులోని రాజీవ్‌నగర్‌లో బుధవారం ఇందిరమ్మ ఇళ్ల పథకంకింద ఇళ్లుమంజూరైన ఎర్ర కల్పనసురేశ్‌ల ఇంటినిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి నిర్మాణాన్ని చేపట్టి త్వరలో పూర్తిచేసుకోవాలని కల్పన, సురేశ్‌లకు సూచించారు. పేదల సొంతింటి కలను సాకారం చేయడానికి ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరీ చేస్తుందన్నారు. కార్య క్రమంలో పీసీసీ సభ్యుడు పెండెం రామానంద్, నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్ళపల్లి రవీందర్ రావు. మాజీ మార్కెట్ చైర్మెన్ పాలాయిశ్రీనివాస్, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ వేములసాంబయ్యగౌడ్, మండల పరిషత్ మాజీ వైస్ చైర్మెన్ చింతల సాంబరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, కౌన్సిలర్ ఎలకంటివిజయ్‌కుమార్, ఓర్సు అంజలి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నర్సంపేటలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

పట్టణ సుందరీకరణకు పాటుపడాలి

పట్టణ సుందరీకరణకు మునిసిపల్ కార్మికులు పాటుపడాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మునిసిపల్ కార్యాలయం ఆవరణలో బుధవారం 127 మంది కార్మికులకు సబ్బులు, నూనె మాస్కులు, చెప్పులు ఇతర వస్తువులను మునిసిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనితో కలిసి పంపిణీ చేశారు. పారిశుధ్య నిర్మూలనకు, వార్డులు పరిశుభ్రంగా ఉండే విధంగా కృషి చేయాలని సూచించారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం అందిస్తానన్నారు. కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాస్, కౌన్సిలర్‌లు రామసహాయం శ్రీదేవి, మహబూబ్‌పాషా, ఎలకంటి విజయ్, ఓర్సుఅంజలి, బత్తిని రాజేందర్, వేముల సాంబయ్య, మునిసిపల్ సిబ్బంది నాగరాజు, ఏఈ శాంతిస్వరూప, జేఏఓ రజని పాల్గొన్నారు.

అర్హులకు ఇందిరమ్మ గృహాలను అందిస్తాం

చెన్నారావుపేట : అర్హులందరికీ ఇందిరమ్మ గృహాలను మంజూరు చేసి అందిస్తామని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని నెంబర్‌వన్ కాలనీలో సొంతఇంటి స్థలంలో ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించి, మాట్లాడారు. ఎస్సీ ఎస్టీలకు రూ.6లక్షలను, మిగితా కుటుంబాలకు రూ.5లక్షలను అందిస్తామన్నారు. నిరుపేదల అందరికి గృహజ్యోతి పథకంకింద ఇంటి నిర్మాణాలను చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనువాస్, మండల పార్టీ అధ్యక్షుడు భూక్యా గో పాల్‌నాయక్, జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, సాధు మధుసుదన్‌రెడ్డి, నెక్కొండ బ్లాక్ కార్యదర్శి మంద యాకయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌లు సిద్దెన రమేష్, తప్పెట రమేష్, తూటి పావని తదితరులు పాల్గొన్నారు.

పేదోడి సొంతింటి కల నెరవేరుతుంది..

దుగ్గొండి : పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ పథకంతో నెరవేరుతుందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఇందిరమ్మ పథకంలో భాగంగా నూతనంగా రూ.5లక్షల వ్యయంతో నిర్మాణం చేసే గృహానికి ఎమ్మెల్యే మాధవరెడ్డి శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, పీసీసీ సభ్యుడు పెండెం రామనాథం, మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రెల బాబు మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు చెన్నూరి కిరణ్ రెడ్డి, ఒలిగె నర్సింగరావు, మండల ఉపాధ్యక్షుడు మట్ట రాజు, నునావతు జయరాంనాయక్, రాజేశ్వర్‌రావు, వేముల ఇంద్రదేవ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల కలను నెరవేస్తున్న ప్రభుత్వం

నెక్కొండ : ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న పేదల సొంతిటి కలలను నెరవేర్చడానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని నందమూరి నగర్ కాలనీల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు దొంతి శంకుస్థాపనలు చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, హరిప్రసాద్, జిల్లా యూత్ అధ్యక్షుడు బండి శివ , ఓబీసీ సెల్ జిల్లా ప్రధానకార్యదర్శి రఘు, రామాలయ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, నాయకులు పాల్వాయి శ్రీనివాస్, ఈదునూరి సాయికృష్ణ, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నేతల ధర్నా



అంబేద్కర్ సెంటర్‌లో ధర్నా చేస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలు

వర్ధన్నపేట, మార్చి 13 : వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్‌లో ఎమ్మార్పీఎస్ నేతలు బుధవారం ధర్నా చేపట్టారు. ఈ ధర్నానుద్దేశించి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ మహబూబాబాద్ జిల్లా ఇన్‌చార్జి బిర్రు మహేందర్ మాదిగ మాట్లాడుతూ బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ భారత రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ హక్కు ప్రకారం ఏ పార్టీలైనా చేరే అవకాశం ఉంటుందన్నారు. అరూరి రమేశ్ బీజేపీలో చేరుతారని ప్రెస్‌మీట్ పెట్టి మాట్లాడుతుండగా బీఆర్ఎస్ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అరూరి రమేశ్‌ను ప్రెస్ మీట్‌ను అడ్డుకొని బలవంతంగా రమేశ్‌ను సొంత వాహనంలో ఎక్కించుకొని పోయారన్నారు. ఒక దళితుడు ఏ పార్టీలో చేరిన తమ మాట వినాలనే నియంతృత్వ ఆలోచనను మానుకోవాలన్నారు. ఎందరో బీఆర్ఎస్ పార్టీని వీడి వివిధ పార్టీల్లో చేరుతున్నా పట్టించుకోని వారు ఇప్పుడు అరూరి రమేశ్ పట్ల ఈ రకంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్‌చార్జి మాసాని గోపాల్ మాదిగ, గోలి సుధాకర్ మాదిగ, జిల్లా ధర్మయ్య మాదిగ, బి.భిక్షపతి మాదిగ, జేరుపోతుల సుధాకర్ మాదిగ, తుమ్మల కుమార్ మాదిగ, కొండేటి కుమార్ మాదిగ, ఎల్లయ్య మాదిగ, మైసయ్య మాదిగ పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం



నెక్కొండలో ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేల చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న యాదవులు

నెక్కొండ, మార్చి 13 : కుల వృత్తులకు దూరమై జీవనోపాధికోల్పోయి ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న యాదవుల ఆర్థికాభివృద్ధికి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిల చిత్రపటాలకు బుధవారం నెక్కొండ బోడ్రాయి వద్ద యాదవ కులస్తులు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు బొమ్మరబోయిన రమేశ్, బండారి అయిల య్య, వెంకటాద్రి, మల్లయ్య, నేతుల సారంగపాణి, దానబోయిన వీరస్వామి, విజేందర్, దొంగల ఐలయ్య, దొంగల అశోక్, ప్రశాంత్, అనిల్, రాజు, దిలీప్, తరుణ్ పాల్గొన్నారు. అలాగే ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్యాబినెట్లో ఆమోదం తెలుపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం నెక్కొండలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఆర్యవైశ్యులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి వారి చిరకాల వాంఛ తీర్చుటకు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు దేసు లక్ష్మణ్, పట్టణ అధ్యక్షుడు దొడ్డ విజయ్‌కుమార్, నాయకులు తాళ్లరి నర్సింహాస్వామి, తాళ్లరి లక్ష్మయ్య, నంగునూరి శివయ్య, భాస్కర్, కృష్ణమూర్తి, గొరంటల వెంకటనారాయణ, గందె రాజు, నరేష్, నాగన్న, హరి , రాజు, పూర్ణచందర్, ప్రమోదు తదితరులు పాల్గొన్నారు.

● రాయపర్తి : రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటును హర్షిస్తూ మండలంలోని మైలారం గ్రామంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి బుధవారం రెడ్డి సంఘం నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా రెడ్డి సంఘానికి ఏమీ చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో సరైన గుర్తింపు లభించిందన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు ద్వారా పేదలకు న్యాయం చేకూరుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షుడు పైడిపెల్లి భీమారెడ్డి, ఈదులకంటి మహేందర్‌రెడ్డి, లేతాకుల రంగారెడ్డి, కాంగ్రెస్ గ్రామపార్టీ అధ్యక్షుడు ఐరెడ్డి ఎల్లారెడ్డి, మాధవరెడ్డి, లక్ష్మారెడ్డి, మైబు, పరుపాటి రాజిరెడ్డి, యాకూబ్‌రెడ్డి, రత్నాకర్‌రెడ్డి, వంశీధర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి'ని విస్తరించి కూలీలకు పనులు కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న భూక్య సమ్మయ్య

నర్సంపేట, మార్చి 13 : జాతీయ ఉపాధి హామీ పనులను విస్తరించి కూలీలకు చేతినిండా పనులు కల్పించాలని తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి భూక్యసమ్మయ్య డిమాండ్ చేశారు. పట్టణంలోని సంఘం కార్యాలయంలో బుధవారం సంఘం జిల్లా అధ్యక్షుడు నమీండ్ల స్వామి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకానికి బీజేపీ ప్రభుత్వం ఏటేటా బడ్జెట్‌లో కోతవిధిస్తుందన్నారు. చాలా మంది కూలీల జాబ్‌కార్డులను రద్దుచేశారని ఆరోపించారు. ఉపాధిహామీ పని ప్రదేశంలో చనిపోయిన కూలీలకు ఎంపీడీవో ద్వారా 5వేలు, కలెక్టర్ ద్వారా తక్షణ సహాయంగా రూ.50వేలు అందించాలని, ప్రమాదవశాత్తుచనిపోతే రూ.20లక్షల ఎక్స్ గ్రేషియా కూలీ కుటుంబాలకు అందించాలని డిమాండ్ చేశారు. ప్రతీ గ్రామంలో 60 నుంచి 70 గ్రూపులు ఉన్నాయని, అన్ని గ్రూపులకు ఉపాధి పనులు కల్పించాలని కోరారు. ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేయకుండా పకడ్బందీగా అమలుచేసి కూలీలను ఆదుకోవాలని కోరారు. కార్య క్రమంలో సంఘం నాయకులు గౌతం, చేరాలు, మొగిలి, పసునూరి సుజాత, నర్సక్క, రవీందర్, మల్లేష్, నరసయ్య పాల్గొన్నారు.

గంజాయి కేసులో నలుగురికి 20 ఏళ్ల జైలు శిక్ష

● ఒక్కొక్కరికి రూ.లక్ష జరిమానా

గూడూరు, మార్చి13 : 2021లో నమోదైన గంజాయి తరలింపు కేసులో నలుగురు వ్యక్తులకు 20ఏళ్ల జైలుశిక్ష, ఒక్కొక్కరికి రూ.లక్ష జరిమానా విధిస్తూ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి చంద్రశేఖర ప్రసాద్ తీర్పునిచ్చినట్లు ఎస్సై సీహెచ్.నగేష్ బుధవారం తెలిపారు. వరంగల్ జిల్లా ఖానాపురం మండలం బుధరావుపేటకు చెందిన షేక్.ఇస్మాయిల్, గూడూరు మండలం కోబల్‌తండాకు చెందిన ధరంసోత్ శ్రీను, బ్రహ్మణపల్లి శివారు హాముతండాకు చెందిన ధరావత్ కిరణ్‌కుమార్, దుగ్గొండి మండలం చాప లబండకు చెందిన పల్లకొండ సాంబమూర్తి గంజాయి రవాణా చేస్తూ గూడూరు మండలంలో పట్టుబ డినట్లు చెప్పారు. నాటి పోలీసులు కేసు నమోదు చేయగా, బుధవారం జిల్లా కోర్టులో గంజాయి తరలి స్తున్న నలుగురికి 20 ఏళ్ల జైలుశిక్ష, ఒక్కొక్కరికి రూ.లక్ష జరిమానా విధిస్తూ జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి తీర్పునిచ్చినట్లు ఎస్సై తెలిపారు.

మద్యం మత్తులో పాఠశాల బస్సు నడిపిన డ్రైవర్

కేసు నమోదు చేసిన పోలీసులు

చెన్నారావుపేట , మార్చి 13 : నర్సంపేట పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాలకు చెందిన బస్సు డ్రైవర్ మద్యం మత్తులో బస్సు నడిపి ఓ ఇంటి రేకులను ఢీ కొట్టిన సంఘటన మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసు ఎస్సై కథనం ప్రకారం... నర్సంపేట పట్టణంలోని గీతాంజలి డీజీ పాఠశాలకు చెందిన పాఠశాల బస్సు పిల్లలను ఇంటి వద్ద దించడానికి సాయంత్రం వచ్చింది. చెన్నారావుపేటలోని కొనవాడకు బస్సు చేరుకుంది. మద్యం మత్తులో ఉన్న డ్రైవర్ కుమార్ సీసీ రోడ్డుకు సమీపంలో ఉన్న ఇంటి రేకులకు బస్సును ఢీ కొట్టాడు. దీంతో కుటుంబ సభ్యులు, పలువురు డ్రైవర్‌తో వాగ్వివాదానికి దిగారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించటంతో సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై అరుణ్‌కుమార్ డ్రైవర్ కుమార్‌ను విచారించి డ్రంకన్ డ్రైవ్ నిర్వహించాడు. సదరు డ్రైవర్ మద్యం సేవించినట్లు నిర్ధారణ అయింది. దీంతో కుమార్‌పై కేసు చేసినట్లు ఎస్సై గూడ అరుణ్‌కుమార్ వివరించారు.

ఉద్యోగుల పెండింగ్ జీతాల విడుదలకు కృషి : శ్రీపాల్‌రెడ్డి



మాట్లాడుతున్న పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి

నల్లబెల్లి, మార్చి 13 : మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పని చేస్తున్న మహిళా ఉద్యోగుల పెండింగ్ జీతాలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతామని పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కస్తూర్బా ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ (ఎంటిఎస్)ను వర్తింప చేయుటకు పీఆర్టీయూ కృషి చేస్తోందన్నారు. అలాగే కేజీబీవీ మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులను 30 శాతం పీఆర్సీ, ఆన్‌లైన్ బదీల కౌన్సిలింగ్‌లను ఇప్పించిన ఘనత పీఆర్టీయూదేనని అన్నారు. కార్యక్రమంలో పీఆర్టీయూ నాయకులు ఈదునూరి రవీందర్‌రెడ్డి, మండల తిరుపతిరెడ్డి, జాలి రఘువరెడ్డి, నకిరెడ్డి మహేందర్‌రెడ్డి, ఊడుత రాజేందర్, కస్తూర్బా విద్యాలయ ఎస్‌వో సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పొలిటికల్.. హైడ్రామా...!

(3వ పేజీ తరువాయి)

కాలేదని, అరూరి కోసమే ఈ స్థానాన్ని పెండింగ్ పెట్టిందన్న చర్చ జరుగుతోంది. ఇక అరూరి పోటీకి నో చెప్పడంతో అధినేత కడియం కావ్యను అభ్యర్థిగా ఖరారు చేశారన్న చర్చ జరుగుతోంది.

బీజేపీ ఎదురుచూసేది అరూరి కోసమేనా?

దేశవ్యాప్తంగా పలుస్థానాలకు రెండో జాబితాను ప్రకటించిన బీజేపీ రాష్ట్రంలో ఆరు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఖమ్మం, వరంగల్ స్థానాలను పెండింగ్‌లో పెట్టింది. అయితే వరంగల్ స్థానాన్ని అరూరి రమేష్ కోసమే పెండింగ్‌లో పెట్టిందనే ప్రచారం జరుగుతోంది. ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ సొంత జిల్లా కావడంతో వరంగల్ స్థానాన్ని పక్కాగా గెలిపించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, అందుకే బీఆర్ఎస్ నుంచి పోటీ చేయాలని ఆఫరు ఇచ్చినా అరూరి తిరస్కరించారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

వసతి గృహంపై పర్యవేక్షణేదీ?

● అందుబాటులో ఉండని వార్డెన్

● ఇష్టారాజ్యంగా సిబ్బంది తీరు



తాళం వేసి ఉన్న వార్డెన్ గది ఎదుట భోజనం చేస్తున్న విద్యార్థులు

విద్యార్థులు పడేసిన ఆహారం

పర్వతగిరి, మార్చి 13 : మండలకేంద్రంలోని గిరిజన బాలుర వసతి గృహంపై అధికారుల పర్యవేక్షణ కరువైంది. హాస్టల్‌లో 3వ తరగతి నుంచి 10వ తరగతి వరకు పాఠశాలతో పాటు విద్యార్థులకు వసతి సౌకర్యం ఉంది. పాఠశాలతో పాటు హాస్టల్ సౌకర్యం ఉండడంతో అన్ని తరగతులకు కలిసి 200 మంది విద్యార్థులు ఉన్నారు. పాఠశాలలో 12 మంది ఉపాధ్యాయులు ఉండగా, పాఠశాల సమయంలో వారు విద్యా బోధనలు చేసి అనంతరం వెళ్లిపోతారు. రాత్రి సమయంలో విద్యార్థులతో హాస్టల్ వార్డెన్ ఉండాలి. మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం అందించాలంటే వార్డెన్ సిబ్బందికి లెక్క ప్రకారం రేషన్ అందించాలి. దీంతో విద్యార్థులకు అవసరమైన పౌష్టికాహారం అందుతుంది. విద్యార్థులపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలి. కానీ, హాస్టల్ వార్డెన్ అసలు హాస్టల్‌కే రావడంలేదని విద్యార్థులు వాపోతున్నారు. వార్డెన్ అందుబాటులో లేకపోవడంతో సిబ్బంది వారికి నచ్చిన విధంగా రేషన్ తీసుకుని విద్యార్థులకు ఆహారాన్ని అందిస్తున్నారు. అన్నం, కూరలు సరిగా ఉడకకుండానే వడ్డిస్తుండడంతో విద్యార్థులు వాటిని తినలేక పడేస్తున్నారు. విద్యార్థులు తినే అన్నం కన్నా వృథాగా పడేసే అన్నమే అధికంగా ఉంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. మెనూ ప్రకారం భోజనం వడ్డించడంలేదని, భోజనంలో పెరుగు కానరావడం లేదని వాపోతున్నారు. వార్డెన్ పర్యవేక్షణ కొరవడడంతో విద్యార్థులు అర్ధాకలితో అలమటిస్తున్నారని, పాఠశాల సమయం అనంతరం హాస్టల్‌లో వార్డెన్, సిబ్బంది ఉండకపోవడంతో విద్యార్థులు రోడ్లపై తిరుగుతున్నారని పలువురు మండిపడుతున్నారు. నిరంతరం విద్యార్థులపై పర్యవేక్షించేవిధంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

రోడ్డుపై పారుతున్న మురుగు నీరు



నెహ్రూ విగ్రహం సమీపంలో రోడ్డుపై పారుతున్న మురుగునీరు

నర్సంపేట, మార్చి 13 : పట్టణంలోని నెహ్రూ విగ్రహం సమీపంలోని ప్రధాన రోడ్డుపై మురికి నీరు పారుతున్నా మునిసిపల్ అధికారులు పట్టించుకోవడం లేదు. 21వ వార్డు పరిధిలోని నెహ్రూ విగ్రహం సమీపంలో డ్రైనేజీ నిండిపోయి మురికి నీరంతా రోడ్డుపై పారుతుండడంతో వాహనదారులు, పాదాచారులు ఇబ్బందులకు గురవుతున్నారు. డ్రైనేజీపై ఫుట్‌పాత్ నిర్మించడంతో నీరంతా కాల్వలో నిండి రోడ్డు గుండా మురికినీరు ప్రవహిస్తున్నా డ్రైనేజీని బాగుచేయించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. వెంటనే డ్రైనేజీని బాగుచేయించి రోడ్డుపై మురికినీరు పారకుండా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకుడు కొంకీస మధన్‌కుమార్ డిమాండ్ చేశారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



విరాళాన్ని అందిస్తున్న దాతలు

పర్వతగిరి, మార్చి 13 : మండలంలోని వడ్లకొండలో రంగనాయకస్వామి గుట్ట ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న సీతా రామాంజనేయ స్వామి ఆలయానికి గ్రామానికి చెందిన కరిమిళ్ల పద్మ-దుర్గారావు దంపతుల కుమారుడు అశ్విన్‌కుమార్-ఝాన్సీ దంపతులు రూ.50,116 విరాళంగా అందించారు. ఈమేరకు బుధవారం ఆలయ కమిటీ సభ్యులు ఆమడగాని రాజుయాదవ్‌కు అందించారు.

● కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి..



విరాళాలను అందిస్తున్న గౌడ కులస్తులు

చెన్నారావుపేట : మండలంలోని పాపయ్యపేట గ్రామంలో నూతనంగా నిర్మాణం చేస్తున్న కంఠమహేశ్వర స్వామి, సురమాంబ దేవి ఆల యం నిర్మాణం కోసం బుధవారం రూ.1లక్ష విరాళంగా అందించారు. గ్రామానికి చెందిన గౌడ కులస్తుడు మేడి రమాదేవి- దేవేందర్‌గౌడ్‌ల కుమారుడు మేడి శ్రవణ్‌కుమార్, అనిల్‌కుమార్‌గౌడ్‌ల కుటుంబ సభ్యులు కలిసి రూ 1లక్షను అందించారు. కార్యక్రమంలో కుల పెద్ద మనిషి మేడి ప్రభాకర్, గౌడ సంఘం అధ్యక్షుడు కత్తి స్వామి, మాజీ అధ్యక్షుడు బండి రమేష్‌గౌడ్, బుర్ర సుదర్శన్‌గౌడ్, బుచ్చిరాములు గౌడ్. తాళ్ల సమ్మయ్యగౌడ్, మేడి సుధాకర్‌గౌడ్, సాయిలు. బుడిగే వెంకటేశ్వర్లు, సతీష్, బాబు, శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఏకాగ్రతతో చదవాలి

చెన్నారావుపేట, మార్చి 13: విద్యార్థుల జీవితాలకు మూల మలుపు పదో తరగతి పరీక్షలని హెచ్‌ఎం జయ అన్నారు. బుధవారం మండలంలోని ఉప్పరపల్లిలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఏగ్రాగతతో చదివి విద్యార్థులు 10/10 జీపీఏను సాధించాలన్నారు. విద్యార్థుల జీవితంలో పదో తరగతి పరీక్షలు మొదటి మెట్టుగా అభివర్ణించారు. కార్యక్రమంలో పిన్నింటి బాలాజీ రావు, సునిత, శశిధర్, మోహన్, కృష్ణా, జాహేద్, మాధవి, చింతకింది ఇందిర తదితరులు పాల్గొన్నారు.

స్నేహభావాన్ని పెంపొందించుకోవాలి

నెక్కొండ, మార్చి 13 : విద్యార్థులకు పాఠశాల విద్య ఎంత ముఖ్యమో ప్రాథమిక విద్యలో కలసి చదువుకున్న విద్యార్థుల్లో స్నేహభావాన్ని పెంపొందించుకోవడం అంతే ముఖ్యమని నెక్కొండ హై స్కూల్ హెడ్మాస్టర్ రంగరావు అన్నారు. పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు బుధవారం ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇక్బాల్, విశ్వప్రసాద్, వెంకటేశ్వర్లు, నర్సయ్య, కిషోర్, శ్రీదేవి, రఘురామయ్య పాల్గొన్నారు.